Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. SATURDAY, 8-4-1944 No 7

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

నాయకులవదలి, జాతీయసమావేశం జరపాలి

రాజప్రతినిధి కార్యవర్గం ఇదివరకెన్నడూ నైతికంగా ఇంత దుర్బలంగా లేదు

నాన్‌పార్టీనాయకుల మహాసభలో అధ్యక్షులు సర్ సప్రూగారి హెచ్చరిక

లక్నో, ఏప్రిల్ 7:

"శత్రువు మనదేశంలో అడుగుపెట్టడానికి సాహసించి, మన దేశంలో ఒక మారుమూలలో గడప దొక్కింది మొదలు ఈ కొద్ది రోజుల్లోనూ ఏర్పడిన దారుణ సంఘటనలు చూస్తే, ఈ సమయంలో మనము మన విభేదాలన్నీ మానుకొని, విదేశీయుల దురాక్రమణనూ, జోక్యమునూ ఎదిరించుటకు మనకు గల నిజమైన, నిష్కలంకమైన జాతీయతాభావమే మనకు మహోత్తమ మయిన సాధనముగా నున్నదనీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యముల పేరుతో తమ ప్రవర్తనలను ఎవ రెంత సమర్థించుకోజూచినా ఏ విదేశీయాధికారము నూ ఆ జాతీయతా భావము సహింపజాలదనీ మనము మన శత్రువుకు గట్టిగా చూపవలసిన తరుణ మేర్పడ్డదని నేనను కొంటున్నాను." అని సర్ తేజబహదూరు సప్రూగారు ఈ వేళ యిక్కడ సమావేశమైన నిష్పక్షమహాసభలో తమ అధ్యక్షోపన్యాసమునందు వెల్లడించిరి. దీనినే వారింకను ఈ రీతిగా విశదీకరించిరి: "వివిధ వర్గాల భారతీయులు మాత్ర మే కాదు, భారతీయులూ, ఇంగ్లీషువారూ అందరూ కూడా ఏకంగా కలిసి, సమష్టిగా శత్రువును ప్రతిఘటింపవలసిన తరుణమిది అనీ, నేనాశించే ఈ సహకార సౌహార్దాలు మన పరస్పర విభేదాలను శాశ్వతంగా పరిష్కరించుకొనుటకు తోడ్పడి, వ్యర్థవాదాల నుండీ, వ్యర్థప్రవహారాలనుండీ మనలను తప్పించి, పర్యవసర్వత్ర అందరికీ సమ్మతమైనటువంటియు, మాతృదేశసేవలో మునిగియున్న అన్నిపక్షముల కోరికలనూ, అన్నివర్గాల వాంఛలనూ తీర్చగలిగినటువంటియు ఒక చక్కని రాజ్యాంగ వ్యవస్థను ఏర్పరచుటలో మనమనస్సులను త్రీవ్రంగా లగ్నంచేసి మన భవిష్యత్సౌభాగ్యానికీ, భవిష్యత్స్వాతంత్ర్యానికిపునాదులు వేయుటకు తప్పక ఉపకరింపగలదని నా దృఢ నమ్మకం."

ఆటుపిమ్మట సప్రూగారు ప్రస్తుత పరిస్థితిగతులను కొంతసేపు వివరించి, "అయితే ఇప్పుడు కర్తవ్యమేమి?" అనేది ఇప్పుడు అతి ముఖ్యమైన సమస్యగా ఏర్పడ్డదని ఇట్లు ప్రసంగించిరి:

ఇప్పుడు కర్తవ్యమేమి ?

"రాష్ట్రాలలో తిరిగి రాజ్యాంగ చట్టబద్ధమైన ప్రభుత్వాలనూ, శాసనసభలనూ నెలకొల్పవలసిన సమయం వచ్చిందని నా గట్టి నమ్మకం. శాసనసభలు తమకు విధ్యుక్తమైన వ్యవహారాలను సరిగా నిర్వర్తింపలేక ముసుగుపట్టి పోయినప్పుడు రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ తిరిగి కొత్త ఎన్నికలు ఎందుకు జరుపగూడదో కారణం బోధపడటంలేదు. యుద్ధ సమయంలోనే ఆస్ట్రేలియాలోనూ, దక్షిణాఫ్రికాలోనూ, ఇంకా ఇతరత్రానూ ఎన్నికలు యథారీతిగా జరుగుతున్నప్పుడు ఇక్కడ జరగడానికి మాత్రం అభ్యంతర మేమిటి? దక్షిణాఫ్రికా ఒక్క ఫీల్డు మార్షలు స్మట్సుది మాత్రమే కాదనే సంగతి మరచిపోవద్దు. అది డా. మలన్‌ది కూడాను. అటువంటి మలన్‌లు దేశంలో ఇంకా ఉన్నప్పుడు సర్వదేశాల ప్రజలందరికీ సాధారణ ఎన్నికలు జరుపుకొనే, రాజ్యాంగచట్ట బద్ధమైన సౌకర్యాన్ని ఇవ్వకుండా నిరాకరించడ మెందుకు? అటువంటి ఎన్నికల ఫలితంగా శాసనసభలకు ఎన్నుకోబడ్డ సభ్యులలో ఎక్కువమంది కాంగ్రెసువారే ఉండవచ్చు, లేదా ముస్లిములీగువారే ఉండవచ్చు అని అనుకుందాము. (నేనేమీ అతిశయోక్తిగా చెప్పడంలేదు) అయితేమట్టుకు అటువంటి స్థితికి మన మెందుకు వెనుదీయవలెను? వారు తప్పకుండా బాధ్యతను మోసుకోవడానికి సిద్ధపడి తీరవలెనని, అందరిలోనూ కూడా సమంగా హృదయ పూర్వకమైన కలిగినట్లయితే యుద్ధ నిర్వహణం పట్ల వారినైభరి కూడా తప్పక సహాయకారిగానే వుంటుందనీ నేను గట్టిగా నమ్ముతున్నాను. లేదు, ఈ ఊహలు ఒకవేళ అనుకొన్నట్టుగా జరుగలేదా, అప్పటికి కూడా వారు అల్పసంఖ్యాకవర్గాల వారిని ప్రభుత్వనిర్మాణం చేయనీయకుండా అడ్డుతొక్కరని నా నమ్మకం. ఎందుకంటే, ఏదోవిధంగా ఈ 93 సెక్షను పరిపాలన పోతే చాలునని ప్రజలు కోరుతున్నారని వారికి బాగా తెలుసు. అంతేగా అవసరమైతే, మనంతకుమనమే కొన్ని రక్షణలను ఏర్పాటు చేసుకోలేకపోము. రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలను స్థాపించుట ఆ రక్షణలలో ప్రధానమైనదిగా ఉండగలదని నా దృఢ విశ్వాసం.

4 పేజీ చూడుము



ఆక్రమిత యూరప్‌పై మిత్రవిమానదళాలు విరామంలేకుండా దాడిచేస్తూ వున్నవి.

ఒడెస్సా జర్మనులకు నిరుపయోగమయింది

స్కాలా, కార్నోవోలు రష్యనుల వశమయినవి

బల్గేరియాలో నాజీలు యింకో రేవుచూసుకుంటారు

మాస్కో, ఏప్రిల్ 6:

సోవియటు ప్రకటన సరువారం యిట్లు గలదు:—నేడు మన సేనలు స్కాలాకు పడమరను చుట్టివేయబడిన శత్రువుల పురిబిగించుటకు ఎక్కువ యుద్ధంచేసినవి. స్కాలాతో బాటు చాల ముఖ్యస్థలములను వశంచేసుకొన్నవి.

స్కాలాయందు 15 జర్మను సైనికడివిజనుల భాగాలు వలలో యిరుక్కున్నట్లున్నవి.

శత్రుసరకు వశమగుట

ఈ యుద్ధమునందు 6 జర్మను టాంకులు, 29 సేలన్న సైన్యపు రవాణా విమానాలు, 4 స్టైటరులు, 600 లారీలు, యితర యుద్ధపరికరాలు దొరికినవి.

టర్నపోలు పడమరను సహాయంగా వస్తున్న శత్రుసేనలను రష్యాసేనలు తరిమివేసి చాల నష్టపెట్టినవి.

కిషినేవు ప్రాంతాల రష్యాసేనలు చాల గ్రామాలను వశంచేసుకొన్నవి.

ఒడెస్సావైపు రష్యనుసేనలు పురోగమించుచు 100 గ్రామాలకు పైగా వశంచేసుకొన్నవి. ఒడెస్సాకు ఈశాన్యంగా 13½ మైళ్లదూరంలోనున్న స్వెర్డ్లలోయ సుపెద్ద పట్నమును, రెజడల్నాయాకు 15 మైళ్లలో అన్నేయంగానున్న కార్నోవో రైల్వేస్టేషనున్ను వశం చేసుకున్నారు.

కార్నోవో అన్నది ఒడెస్సా - కిషినేవు రైలుమార్గాన యున్నది. ఒడెస్సాకు వాయవ్యంగా 25 మైళ్లలో నుండి. ఒడెస్సా మైదానాలకు అది ద్వారంవంటిది.

5 వ తేదీ యుద్ధంలో అన్నిరంగాలలో 84 జర్మనుటాంకులు 44 విమానాలు చెడగొట్టబడినవి.

ఒడెస్సా వశమయితే

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాసెను:— నల్లసముద్రంలో జర్మనుల పెద్దరేవుస్థలమగు ఒడెస్సా రష్యనులవశం కానున్నది. అందుచే నల్లసముద్రమునందు సైనిక స్థానికావకాశములు రష్యనుల కనుకూలంగా మారినవి ఒడెస్సా పెద్ద నౌకాదళకేంద్రంగా నుండే అవకాశం యిప్పటికే జర్మనీ గోల్పోయింది. నల్లసముద్రంలోని వాయవ్యపు మూలనుండి పూర్తిగ జర్మనులు ఖాళీచేయబడిరి. క్రైమియాలోనున్న జర్మనులకు దిగ్బంధం అధికమగుచున్నది.

డానూబు, సాగరసంగమము వైపుకి మోల్డేవియా మీదుగ రష్యనులు అతివడిగా వచ్చుటగూడ చాల ముఖ్యప్రయోజనం కలదే. రుమేనియాలో లేదను కొంటుంటే యుద్ధరంగంగా మారును. దీనికి ప్లాయెస్టీకి రైలుమార్గము చమురుగొట్టాలు గలవు కాస్టాంజాలో జర్మనులు చమురు విశేషంగా దాచుకొన్నందునను, చమురుయంత్రసామగ్రి యెక్కువగ నుండుటచేతను ఇది వారికి చాల ముఖ్యమైనది. ఈ కాన్స్టాంజాకు ముస్వరాను న్నందున జర్మనులు తమ నౌకాదళకేంద్రమును బల్గేరియాలో నేదేని రేవుస్థలమునకు మార్చుకొని బల్గేరియాను కేంద్రంగా పెట్టుకొని రష్యాపై యుద్ధం సాగింపవలసివచ్చునని "టైడు ఫ్లీటు" అను పత్రిక వ్రాసింది.

నల్లసముద్రంలో జర్మను నౌకాదళము నందు ముఖ్యంగా జలాంతర్గాములు, తేలికయుద్ధనౌకలు నున్నవి. కనుక త్వరలో నౌకాయుద్ధాలు జరుగగలవు.

వేయిమైళ్ల యుద్ధరంగానికి ఆవలికొసను కూడ నౌకారంగం రష్యనుల కనుకూలంగా మారింది. నార్వాపైకి ఎర్రసేనలు దాడివెడలుటవలన బాల్టికులోని విమాన దళములకు క్రొత్త ఆశ్రయములు లభించుచున్నవి. అందుచే నార్వాకు సప్లయిలు తెస్తున్న జర్మనునౌకలను అవి ముంచగల్గుచున్నవి. (రాయిటర్)

ఇటలీ యుద్ధం

లండను, ఏప్రిలు 6:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు. మంగళవారం నాడు జర్మనులు ఇటలీలో పంచమసేన శ్రేణి మీద కోస్తాతీరము మీదికి శతఘ్నుల అగ్నివర్షమును కడుతీవ్రముగా గుప్పించిరి. మింటార్నోకు పశ్చిమమునగల ప్రాంతము మీద దాదాపు 500 లేదా 600 కొండ్లగుండ్లు ప్రేల్చబడినవి. శత్రువు, ఒర్నితో మాంటిగా రొటాండోలవద్ద కూడా ఫిరంగులను ప్రేల్చెను. (రాయిటరు)

మహిళా సంఘాల విధులు

అఖిలభారత మహిళాసభలో శ్రీమతి కమలాదేవి అధ్యక్షప్రసంగం

బొంబాయి, ఏప్రిల్ 7:

"స్త్రీల ఉద్యమము పురుషులతో యుద్ధానికి దిగే ఉద్యమంకాదు. కేవలం సాంఘికోద్యమం. ఇది స్త్రీలను పురుషులతో పోరాడే వారుగను, లేక పురుషులను అవకరించే బొమ్మలుగ తయారు చేయుట కుద్దేశింపబడలేదు. వారిశక్తిసామర్థ్యాలను వారు సర్తించి వారివిధి తెలుసుకొని, పురుషులయెడ గౌరవంగా నుండడం నేర్చుటకే యీ ఉద్యమం ఉద్దేశింపబడినది. అపుడుగాని యీ రెండు తెగల వారు సరిసమానులని సంఘంచే ఒప్పించుటకు వీలుండదు."

అని శ్రీమతి కమలాదేవిగారు అఖిలభారత మహిళాసభ 17 వ వార్షికసమావేశమునందు అధ్యక్షోపన్యాసము నందు నుడిచెను.

పై ఆదర్శములపు తగినట్లుగ స్త్రీలను చేయాలంటే వారికి గల నేర్పు తెలివితేటలు విద్య అభివృద్ధిచేసు కొనుటకు ప్రోత్సాహమివ్వాలి. మహిళాసభ ముఖ్య కర్తవ్యమదే.

ఆర్జించకపోతే మాత్రం

స్త్రీల ఉద్యమం గూర్చి ఉన్నట్లే స్త్రీల ఆర్థిక విలువగూర్చి అనేక అపోహలుగలవు. స్త్రీలుగృహోద్యోగాలుచేసి జీతాలు లిక్కేరు. కనక భర్తలసామ్యతినే పరకష్ట జీవులుగా ఉన్నతి వర్గములం దెంచబడుచున్నారు. అదితప్పు. ఇంట్లు చక్కదిద్దటి గృహిణి యొనర్చవలసిన విధులెన్నో గలవు. అవి చాల కష్టమయినవి. గృహధర్మశాస్త్రం తెలిసి అవిగుణు సెరవేరుస్తున్నందున, సంసార పోషణకు సంసారసౌఖ్యానికి భార్యకూడ భర్తవలెనే సంసారాన్ని పోషిస్తున్నట్లే సంఘం ఎంచాలి. కచేరిలో పనిచేసో, యంత్రాలు తిప్పో జీతం తెచ్చినంత మాత్రాన సంసారం నడవదు.

గృహేతర కార్యములందు గూడ స్త్రీలు పాల్గొన్నచో వారిశక్తి తెలివితేటలు రాణించుట కవకాశముండును. స్త్రీ పతికుండే నిర్బంధాలు ప్రత్యేకత అందువల్ల తొలగిపోగలవు. (4 పే జీ)

ప్రతిష్టంభనా పరిష్కారానికి కయూం సూచన

నేటిరాజప్రతినిధి కార్యవర్గాన్ని రద్దుచేయాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:

భారతశాసనసభ్యుడగు అబ్దుల్ కయూముగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

అనేక కారణములవల్ల ఈ బడ్జెటుసమావేశము చిరస్మరణీయమగుచున్నది. ప్రపంచమంతయు ఘోరసంగ్రామములో తగులుకొనియున్న సమయమున అది జరిగినది. ఏవైపునుండి దండయాత్ర జరుగ వీలులేదని అనేక శతాబ్దములనుండి తలంపబడుచుండెనో ఆ ప్రాక్‌దిశనుండి మనమాతృదేశగడ్డపై ప్రథమ దండయాత్ర ప్రారంభమైన సమయమున సభజరిగెను. ఇది కేవలము నామమాత్రపు దండయాత్రయని పెద్ద అధికారులు నెప్పిరి. ఈదండయాత్ర కేవలము నామమాత్రమైనదే యని మన మూహించుచున్నాము.

వివిధపార్టీల ఐక్యము

బ్రిటిషు ప్రభుత్వమువారు భారతప్రజల అభిప్రాయమును పట్టుదలతో తృణీకరించుచుండిరి. హిందూ ముహమ్మదీయ విభేదములపై తమ వాదము నాధారముచేసికొని వారు రాజప్రతినిధి కార్యవర్గమును విస్తరించి, దానిలో ఆతదేశమునందలి ముఖ్యవర్గముల విశ్వాసమునకు పాత్రులైన వివేకులను, దేశభక్తి కలవారిని కొందరిని నియమించిరి. 'మన దేశమునందలి మత విభేదము లెన్నటికిని తొలగవను ఆరోపణ యెంత అసత్యమో ఈ సమావేశములో స్పష్టమైనది. భారతప్రభుత్వమువారి నభిశంసించుటకు కాంగ్రెసు, ముస్లిమ్‌లీగ, సేవదళిస్టులు, వీరు వారనక సేల అన్నిపక్షములు కలిసి కార్యనిర్వాహకవర్గ గ్రాంటును నిరాకరించిరి. ఇంతయ గాదు పైనాన్సు బిల్లే పూర్తిగ నిరాకరింపబడెను. కార్యవర్గ విస్తరణము కేవలము భేర్సను విషయము బట్టబయలైనది.

భారతదేశ స్థితిగతులను చక్కబరుచుట కొక్కటే ఉపాయముకలదు. ఈ కార్యనిర్వాహకవర్గమును రద్దు చేయవలెను. రాజకీయ ఖైదీలను, డిటెన్యూలను విడుదల చేయవలెను. వీరి డిటెన్షనువల్ల యెవ్వరికిని ప్రయోజనములేదు. బ్రిటిషు ప్రభుత్వమునకుగాని, బ్రిటిషు ప్రభుత్వమునకు అత్యంతము వాంఛనీయమగు యుద్ధకృషికిగాని, వీరి డిటెన్షను ఉపకరింపదు అన్నిటికంటె ముఖ్యమైనది. భారతదేశమునందలి అన్ని ముఖ్యపక్షములతో కూడిన జాతీయ ప్రభుత్వమునకు వెంటనే అధికారమును సంక్రమింపజేయుటకు బ్రిటను సిద్ధముగా నుండవలెను. మరిద్దియు భారత ప్రజలకు సంతృప్తిగా లేదు. హిందూ ముహమ్మదీయ సమస్యను పరిష్కరించు దృఢసంకల్పముతో మన నాయకులొక్కచో సమావేశము కావలసియున్నది. ఎన్నటికిని అంతముకొని ఈ కీచులాటలు ప్రజలకు విసకట కలిగించుచున్నవి. ఈసమస్య వెంటనే పరిష్కారము కావలసియున్నది. నాయకుల ప్రయత్నములేకపోతే విఫలమగుచో సామాన్య ప్రజలు సమస్యను పరిష్కరింపగల యితరులను నాయకులుగా నెన్నుకొనెదరు.

కోహిమారోడ్డుకు పడమట

జపానుసేనలు దిగినవి

ఇంఫాలుకు ఉత్తరభాగం ప్రధానరంగంగా మారింది

శత్రుకేంద్రాలమీద అమెరికన్ విమానదాడులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:

అరఖాను రంగంలో మనవారి విజృంభణ సాగుతూనే వుంది. మాండ్గా-బుధిడాంగు రోడ్డుపైన తూర్పువైపు టెలుసు ఏప్రిలు 6 వ తేది టాంకుల సహాయంతో మన సైనికులు పట్టుకున్నారు. మాండ్గాకు ఈశాన్య భాగంలో మా యూరేండి మధ్యభాగం వైపుకు పురోగమనం సాగుతూనే వున్నది. బుధిడాంగు ప్రదేశంలో ఇరువైపులా ప్రహారా సంరంభం జరుగుతున్నది.

కలడాన్ రంగంలో పశ్చిమ ఆఫ్రికా సైనికులు వొత్తిడి చేస్తూనేవున్నారు. జపానువారు తలపెట్టిన రెండు తిరుగుదాడులను వీరు నిరోధించి శత్రువుకు నష్టం కలగజేశారు.

ఆసాంరంగంలో దక్షిణదిశను చిండ్విన్ పర్వతాలకు పడమటగావున్న శత్రురహదారులపైన మన పహారాదళాలు దెబ్బతీస్తున్నారు. ఇంఫాలు ప్రాంతంమీద జపానువాళ్లు క్వాచిత్కంగా చిన్నచిన్న దాడులు చేస్తూనే వున్నారు. ఐతే వీటికి నన్నిటినీ మనవారు నిరోధించారు.

కోహిమా రంగం

కోహిమా ప్రాంతంలో ఇంఫాలు-కోహిమారోడ్డును కొంత స్వాధీనపరచుకొన్న జపాను సైన్యాలు రోడ్డుకు పడమటి దిక్కుగా పల్చపల్చగా దిగబారుతున్నారు. ఇక్కడ మనసైన్యాలు వారిని డీకొంటానికి సిద్ధంగా వున్నారు.

మధ్య బర్మాలో మనవారు శత్రు రహదారులను ధ్వంసిస్తూ శత్రువుకు నష్టంవాటిల్లజేస్తూనే వున్నారు. (2 పేజీ)

ప్రకటన
ది ఆంధ్ర సిమెంటుకంపెనీ
లిమిటెడ్, బెజవాడ.

31-12-1943 తేదీతో అంతమయ్యే అర్థసంవత్సరమునకు కంపెనీకి వచ్చిన నికర లాభములో నుండి కొంత మొత్తమును ప్రిఫరెన్సు వాటాదారులకు ఇవ్వవలసిన బకాయి ప్రిఫరెన్సు డివిడెండుగా ఇచ్చివేయుటకు ఇన్‌టరమ్ డివిడెండును కంపెనీ డైరెక్టర్లు తీర్మానించిరని తెలుపుటకు సంతసించుచున్నాను.

15-3-44 తేది నాటికి కంపెనీ ప్రిఫరెన్సు షేరు రిజిష్టరులో రిజిష్టరు కాబడిన ప్రిఫరెన్సు షేరుహోల్డరులకు 15-4-44 తేది నుండి డివిడెండు పంపబడును.

ఆర్. కె. యన్. గజపతిరాజు,
మేనేజింగు డైరెక్టరు.

నోటీసు

బెజవాడ మునిసిపాలిటి

స్టైపెండరీయున్నూ, చిల్లరసామానులున్నూ, జొన్నలు, ఉలవలు, ఉప్పు, నువ్వులనూనె, పిట్టు, జొన్నబొప్ప, వరిగడ్డి, యూనానిమందులు, పచ్చిమూతికలు బండ్లకు విడిభాగాలు సప్లయి చేయుటకు టెండర్లు 12-4-44 తేదీ సా॥ 4 గం॥లవరకు తీసికొనబడును.

1944-45 సం॥నకు కృష్ణానదిలో యిసుకను మట్టిని తీసికొనువారినుండి రుసుములు వసూలుచేసికొనువాళ్ళు, బండ్లు, బస్టాండులవద్దనున్న స్టాల్సునుండి రుసుములు వసూలుచేసికొనువాళ్ళు, 12-4-44 తేదీ మ॥ 3 గం॥ల నుండి మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలమున అమ్మబడును.

వివరములు బెజవాడ మునిసిపల్ ఆఫీసు నుండి తెలిసికొనవచ్చును.

బెజవాడ మునిసిపల్ ఆఫీసు, 5-4-44. } కమీషనరు.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

సిటీలోని 24 డివిజనులతాలూకు ఆస్తి వ్యాల్యుయేషనులయొక్క అయిదేండ్ల రివిజను పూర్తి అయినది. కార్పొరేషన్ రివిన్యూ డిపార్టుమెంటుయొక్క సబార్డినేట్ ఉద్యోగులు రివిజనులో ప్రపోజుచేసిన సంవత్సరపు వ్యాల్యుయేషనులు, హెచ్చుమంది విషయములలో అపరిమితముగా నున్నవని మద్రాసు కార్పొరేషన్ కమీషనరు గారికి అనేకమైన మనుష్యులు వచ్చియున్నవి. ప్రజలకు యిందుమూలమున సలహా యొసంగునది యేమనగా, అటువంటి సందర్భములో, వారు అవలంబించవలసిన సక్రమవిధాన మేమనగా, ఆస్తులయజమానులకు ప్రపోజుచేయబడిన తమ ఆస్తుల వ్యాల్యుయేషను హెచ్చింపునుగూర్చి వారికి స్పెషల్ నోటీసు అందిన పదిహేనురోజులలోగా, కమీషనరు గారియెదుట రివిజన్ పిటీషనులు దాఖలు చేయవలెను. సకాలములో రివిజను పిటిషనులను దాఖలుచేసిన యెడల, వారి మనవులను సరిగా విచారించి, న్యాయమైన పన్నులు విధింపబడును. సదరు రేటు పేయర్లు స్వయముగాగాని, అధికార మొసంగిన ఏజంట్లద్వారాగాని, పిటీషనులు పరిష్కరింపబడకమునుపే, వారివారి ఆక్షేపణలు తెలియచేసుకొనుటకు అవకాశ మొసంగబడుదురు.

రిప్పన్‌బిల్డింగ్సు, మద్రాసు 5-4-44. } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

రు. 50 లు బహుమతి

కుష్టు, బొల్లి వగయిరా

ఎంతమంది వైద్యులవల్లగూడ సరచని కుష్టు, బొల్లి వగయిరా వ్యాధులు, యీ ఔషధ చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీవాడను పోగొట్టుకొనుడు. పైపూతను, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రు 4/-లు. స్త్రీయది రెండింతలు. పుండ్ల కషాయం-60 మోతాదులు ఖరీదు రు 3/8/- తాపులు యింగ్లీషులో వ్రాయుదు

SANJIWANI AUSHADHALAYA, No, 44, P. O, Warisaligunj, (GAYA).

నెలకు రు 750/- లు సంపాదించుకోండి

నెలకు రు 750/- లు సంపాదించుకొనదగిన చురుకుదనము గలవారు మా న్యూగోల్డు యేజన్సీ తీసుకోవలెను. ఈబంగారు నూటికినూరు పాళ్ల సంశుద్ధపరంగా వుంటుంది. సచిత్రమైన కేటలాగు యేజన్సీవరకులు పుచితము. 6 రు॥ న్యూగోల్డు, 2 గాజులు, 2 చెవిపోగులు, 2 ఉంగరాలు ప్రొత్త డిజైనులో చౌకధరకు కాంచిల్సుగా పంపబడును. 3(2-57)

NEW GOLD WORKS Ltd.. LAHORE.

సీమకమలములు,

రంగూన్ కమలం, కెంపులు, పచ్చలు, గోమేధికం, ప్రవాళం, వైడూర్యము, ముత్యం, పుష్యరాగం, నీలం, మొదలయినవి గ్యారంటిగా ఇచ్చెదము. ఆర్డరు ప్రకారము నవరత్న బంగారుతో దగలు రయారుచేసి ఇచ్చెదము. క్యాటలాగు లేదు.

జగన్నాథ్ Props:—

ఉమ్మడి జగన్నాథం శెట్టి & సన్స్, 236 మేడతైన, చైనాబజారు రోడ్, మద్రాసు.

శ్రీమద్భగవద్గీత

కద్దరుమైంకు జేలు రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-2-0

ఆంధ్రపత్రిక, మద్రాస్.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ పూర్ణిమ 1944 సం॥ ఏప్రిల్ 8 శనివారం

శ॥ పూ రా 10.56సూ స్త సా 6.26వర్జ్యం రా 2-50 మొ 4 34 కు.

బ॥ ప్రథమ ఏప్రిల్ 9 ఆదివారము ఆ॥ కృ పా రా12-10వి త్త రా8-6వర్జ్యం రా 2-1 మొ 3-43 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ పూర్ణిమ శనివారము

93 వ సెక్షను

ఆయా రాష్ట్రములలో నిరంకుశ ప్రభుత్వనిర్మాణము చట్టబద్ధమై- ఇంకా ఎంతకాలమో చెప్ప సాధ్యము కాదు- సాగిపోవుటకుగాను 93 వ సెక్షను అమలు పరిధిని పొడిగించుటకు కొద్ది రోజులలో భారతమంత్రి అమెరి గారు పార్లమెంటులో ప్రతిపాదన చేయుదురు. ఇప్పటికి అయిదేండ్లుగా ఈ అసహజస్థితిని దేశీయులు అనుభవించుచున్నారు. నిరంకుశ ప్రభుత్వ మనునది స్థిరత్వము పొందబోవునపుడు, అది ఏయే లాంఛనముల ననుసరించి పాతుకుపోవుచున్నదో భారత ప్రజకు పట్టదు. కాని బ్రిటిషు ప్రభుత్వము రాష్ట్రములలోనూ, కేంద్రములోనూ, నేడున్న అసహజమైన, బాధ్యతారహితమైన ప్రభుత్వములనే సాగించి, ప్రజాభీష్టము నేమాత్రము గణించ సిద్ధముగ లేదని గ్రహించగలుగుచు. ప్రజాప్రభుత్వ నినాదములు దినదినమూ దూరమైపోవుచున్నది. దేశము ఆర్థికనెన్నులమయమై, సామాన్యపౌరహక్కులు భగ్నమై పోయినవి. ప్రజలలో నిస్పృహాభావము పెరిగి, ఔదాసీన్యము హెచ్చిపోయినది. అందువల్లనే నిష్పక్షపాతాధిపతి సర్ తేజ్ బహదూరు సప్రూ గారు ప్రస్తుతస్థితి కరుడుకట్టి ప్రజల విషణ్ణభావమును ఇంకనూ పెరగనిచ్చుట వివేకమా? భావ్యమా? అని ప్రశ్నించుచున్నారు.

"దేశముయొక్క ఆంతరంగిక పరిస్థితులలోకు పెద్దమార్పు కలిగినది. సాధారణ రాజ్యాంగప్రభుత్వ నిర్మాణము చేయుటయే గాక, సంపూర్ణ స్వాతంత్ర్య ప్రభుత్వ మేర్పడుటకు ప్రభుత్వమువారు వెంటనే హృదయపూర్వకముగా ప్రయత్నించవలెననీ, ఆంతరంగిక విభేదములు సమసిపోవుటకు ప్రభుత్వముకూడ ప్రయత్నించవలెననీ పెక్కుమంది మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు విస్పష్టమగుచున్నది. ఫాసిజము, నాజీజములకు ఎక్కువమంది వ్యతిరేకులని తెలిసికూడ, భారతప్రభుత్వము, బ్రిటిషుప్రభుత్వము దూరదృష్టివీడి, జడత్వము వహించుట విచారకరమైన విషయము" అని సర్ సప్రూగారు ప్రవచించిరి. భారతదేశములోగాని, ఇంగ్లాండునందు గాని అధికారమునం దున్నవారు చెప్పుచున్నవి ఎప్పుడైన ఆచరణలోకి వచ్చునా? అని సంశయము కూడ వెలిబుచ్చిరి. వారు చెప్పినట్లు తమకు న్యాయము జరుగు నని దేశములో సమ్మతము కలిగిన గాని ఈ అంతరంగిక విభేదములు కరగిపోవు. ఇదే భావమును గాంధిజీ విస్పష్టముగా ప్రకటించియుండెను. నేడు భారతీయులకు చేయబడుచున్న వాగ్దానములు చెల్లింపబడు నన్న నమ్మకము కుదురునట్లు చేసిన ఆంతరంగిక సమస్యలు పరిష్కరింపబడు ననిసర్ సప్రూగారనుచున్నారు. అధికారము భారతీయుల వశము చేసిన మరుక్షణము అంతర్విభేదము లన్నీ అంతరించునని గాంధిజీ ప్రకటించియుండెను.

ప్రస్తుత ప్రతిష్టంభన తొలగుటకుగాను, రాష్ట్రములందు సమష్టి మంత్రివర్గములు, కేంద్రమున జాతీయ ప్రభుత్వము అవసరమని తెలుపుచూ, ఇతరపక్షముల వారితో సంప్రదించుటకు గాంధిజీ మొదలైన నాయకులను విడుదల చేయవలెనని చెప్పిరి. ప్రభుత్వము నకు పరిష్కారవాంఛ యున్నపుడే సర్ సప్రూ ప్రభృతులు చేసిన సూచనలు తలకెక్కగలవు. వారికి అట్టి వాంఛే కనుక ఉండినట్లయితే గాంధిజీ, దేశపరిస్థితి పువర్విమర్శచేయుటకు కాంగ్రెసు కార్యవర్గసభ్యులతో తాను సంప్రతించుటకు అవకాశ మివ్వవలెనని కోరినపుడు ప్రభుత్వము దానికి అంగీకరించియుండెడిది. కనీసము జిన్నాగారికి ఆయన వ్రాసిన ఉత్తరమైనా అందజేసియుండెడివారు. అలాకాక ఆగస్టు తీర్మానమునకు పశ్చాత్తాపము వెలిబుచ్చవలెనను షరతును బెట్టుచున్నారు. వారి మీద మోపిన నేరములను విచారింపక జైలులోనే ఉండి ముందు తప్పుబప్పుకోమనటము మాస్కో విచారణా విధానమును స్ఫురింపజేయుచున్నది. సర్ సప్రూగారు అనవచించినట్లు, ఈవిధమైన వైఖరితో పెద్ద రాజకీయసమస్యలు పరిష్కరింపబడజాలవు. కాని ఏదో అద్భుతమైన సంఘటన సంభవించిన తప్ప ప్రభుత్వ వైఖరిలో మార్పు కలిగే సూచనలు లేవు.

కేంద్రములో ఇపుడున్న బాధ్యతారహితమైన ప్రభుత్వము కాక, బాధ్యతాయుతమైన ప్రభుత్వమున్నగాని రాష్ట్రకేంద్ర ప్రభుత్వములకు రాపిడి తప్పనిలేదు చూచూ, కాంగ్రెసువారు మంత్రివర్గములకు రాజీనామాలు ఇచ్చుట పొరబాటని తెలిపిరి. మరి ఈ రెండు భావములను ఎట్లు సమన్వయపరచెదరో సామాన్యుల ఊహకు మీరినది. యుద్ధసమయములో కేంద్రప్రభుత్వాధికారములు సర్వవ్యాపకములనీ, రాష్ట్రస్వాతంత్ర్య మనునది నామమాత్ర మని గత నాలుగేండ్ల అనుభవమువల్ల విదితమైనది. సింధు రాష్ట్ర ప్రధాని కేంద్ర తాఖీదు ననుసరించి అధికారము నుండి బర్తరపు చేయబడెను. కాంగ్రెసు కనుక అప్పుడు జాతీయ సమస్యమీద రాజీనామా ఇవ్వకపోయినప్పటికీ, తరువాత నైనా పరిపాలనా విషయములోనే రాజీనామా నివ్వవలసిన పరిస్థితు లేర్పడి యుండెడివి.

కాంగ్రెసువారు ఓటర్లకు తమ నిర్ణయము తెలిపిన ప్రయోజనమేమి యుండును? ఓటర్ల అభిమతముమాత్రము ప్రభుత్వము గౌరవించ సిద్ధముగ నున్నదా? ప్రభుత్వమునకు కనుక అలాంటి భావమే యున్న, ఇంతకాలంగా భారతశాసనసభకు ఎన్నికలు జరుపక, "గత పాతిక ఏండ్లుగా ఇంత తక్కువ ప్రజావిశ్వాసము, నైతిక ప్రతిష్ఠ కలిగి, భారతమంత్రి కీలుబొమ్మలై యున్న కార్యవర్గము"తో యావద్భారతము 93-వ సెక్షను పరిపాలన క్రింద ఉన్నట్లుగా చేసెడివారా?

'యుద్ధసమయంలో సమ్మెలు కూడవు'

మేజర్ లాయడ్ జార్జి ప్రసంగం

'సమ్మెవల్ల ముఖ్యపరిశ్రమలకు 10 లక్షల టన్నుల బొగ్గు నష్టం'

లండను, ఏప్రిలు 6:

బొగ్గుగనుల పనివారల సమ్మెమూలంగా వారానికి 3,58,000 టన్నుల బొగ్గు నష్టమైపోయిందని మంత్రి మేజర్ లాయడ్ జార్జి నేడు కామన్స్ సభలో ప్రకటించెను.

సమ్మెను ఖండిస్తూ మంత్రి ఇట్లనెను: "యుద్ధసమయంలో సమ్మె సమర్థనీయం కాదు. అంతేగాక మార్చి 27 వ తేదీ దరిమిలాన కార్మికుల ఫిర్యాదులకు ఎక్కడా అవకాశం లేదు. ఈ మాట కార్మిక నాయకులందరు ఒప్పుకొనే దే. అయినప్పటికీ గతవారం సమ్మె అతి శీఘ్రంగా వ్యాపించింది. దేశంలోని పనివారలందరు తిరగబడినారు. తమ నాయకుల సలహాలను సైతం బారు పాటింపలేరి

"చాల ముఖ్యమైన పరిశ్రమలకు, యుద్ధసంబంధమైన ముఖ్యమైన పనులకు అవసరమైన బొగ్గు 10 లక్షల టన్నులకు మించి సమ్మె మూలాన నష్టమైపోయింది. గాస్ వినియోగం నాలుగువంతులు, విద్యుచ్ఛక్తి వినియోగం 10 వంతులు తగ్గించవలసి వచ్చింది.

ఉభయపక్షములు శిక్షణకులోనై ప్రవర్తించనిదే సమష్టిగా చేరంచేసే కార్మిక సంఘవిధానం కొనసాగదు.

ఇటువంటి సందర్భములలో గనులను ప్రభుత్వవశం జేసుకొనే సంగతి యోచించరాదా? అని ప్రధానమంత్రి నుద్దేశించి (మంత్రి మేజర్ లాయడ్ జార్జి తర్వాత ప్రసంగించిన) బెవాన్ (లేబర్ పార్టీ) ప్రశ్నించెను. లాభాలకోసమే ప్రధానంగా గనులను పనిచేయించే గనుల యజమానుల పక్షాన, ప్రభుత్వాధికారులు మాట్లాడుతున్నారు అని యెందుకని అనిపించుకోవలెను? అని బెవాన్ అడిగెను.

గత 2 సం॥ గా కార్మికులు పొందిన సౌకర్యములను గురించి తన మండలంలోని కార్మికులకు బెవాన్ తెలియజెప్పవలసిందని మంత్రి లాయడ్ జార్జి సూచించెను.

కడపట మేజర్ లాయడ్ జార్జి ఇట్లు ప్రకటించెను. "బొగ్గుగనులలో నూటికి 60 పని చేస్తూవున్నవి. తటస్థరాజ్యాలకు బొగ్గురవాణా ఆపుచేయబడినది.

లండను, ఏప్రిలు 6:

కార్మికసంఘముల అనుమతి లేకుండా ఒకరికి పనివారల సమ్మెకట్టులను నివారించేటందుకు ప్రభుత్వం మరికొన్ని ప్రత్యేకాధికారాలను కలిగివుండవలెనని యోచన చేస్తున్నట్లు లెఖ్సున్నది.

గ్లాస్కో, ఏప్రిలు 6:

క్లైడ్‌సైడ్‌లో సమ్మెకట్టిన పనివారు మంగళవారంనాడు పనికెళ్లవలెనని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

'పోర్టర్ నిర్ణయం అంగీకారమే'

లండను, ఏప్రిలు 6:

పోర్టర్ నిర్ణయం తమకు అంగీకారమేనని, కార్మికుల స్థితిలో అనిర్ణయం కొప్ప అభివృద్ధిని తెచ్చిందనీ గని పనివారలసంఘ కార్యవర్గం నేడు ప్రకటించినది.

ప్రస్తుత విషమ పరిస్థితిపై ఆలోచన చేసేటందుకు బుధవారంనాడు కార్మిక సంఘ ప్రతినిధుల ప్రత్యేక సమావేశాన్ని జరిపించడానికి కార్యవర్గం నిశ్చయించింది. తిరిగి యజమానులతో, ప్రభుత్వంతో సంప్రదింపులు సాగించడానికి ప్రతినిధుల అధికారం స్వీకరించవలెనని కార్యవర్గ సంకల్పం.

బర్మాలో ఇండియన్ కమాండర్ అదృశ్యం

లండను, ఏప్రిలు 6:

ఎవరు ఎన్నిచేసినా, భారతదేశంలో మొత్తానా తిండి కొంత కొఱతపడడం సంభవమేనని ఇండియామంత్రి ఎమెరీ నేడు కామన్స్ సభలో సూచించెను.

ఇండియాలో మళ్లీ క్షామం రాకుండా కాపాడేందుకు తగిన చర్యలు అధికారులు పుచ్చుకున్నారా? అని సోరెన్సెన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఒక దీర్ఘ ప్రకటన గావిస్తూ ఎమెరీ పై సూచనను జేసెను.

క్షామకారణములను గురించి ఎమెరీ ఇట్లనెను: ఇందుకు కారణము లనేకం. వాస్తవానికి కొన్నింటిని తప్పించడానికి యెటువంటి గవర్నమెంటు వల్ల కూడా కాదు.

బియ్యం దిగుమతుల నిల్పుదల ఒక కారణం. కొట్లకొలదిగా దేశంలో వున్న చిన్న రైతులవద్ద మగులుబడు కొనగల ధాన్యాన్ని అంతటనీ సేకరించగల పరిపాలన విధానాన్ని అమలు జరుపగల సిబ్బంది లేక పోవడం మరొక కారణం జనాభా పెరుగుదల, దానికితోడు నౌకల ద్వారా రవాణా సౌకర్యం లేకపోవడం-వీటన్నిటివల్ల ధరలకు న్యాయమైన తగ్గుదలలో వుంచడానికి వీలుగాక పోయింది. నిరుపేదలందరికీ ఆహారం అందుబాటులో వుండేలాగున చేయడానికి సాధ్యం కాలేదు."

'కొంత తక్కువైనా, ఇబ్బంది ఆపేలేదు'

మలబార్, దక్కన్, బోంబాయి ప్రాంతాలలో 'బియ్యం సప్లయి తక్కువైనప్పటికీ, అంత మరీ ఇబ్బందిపడుచు గలిగేటంత తక్కువకాదు' అని ఇండియా మంత్రి ఆశిస్తున్నాడు.

"జొన్నపంట గోధుమపంట తెనులు వచ్చి దెబ్బతిన్నవి. వర్షాలు సకాలంలో లేవు. అందుచేత ఎంతపంటను సేకరించి ప్రభుత్వం పంపకం చేయగలదో చూడవలసి వున్నది. దాని మీద పరిస్థితి ఆధారపడివున్నది." అని ఆయన ప్రకటించెను.

కంట్రోల్ వివరణ

ఇండియా ప్రభుత్వం అమలు జరిపిన ఆహార ధాన్యాల కంట్రోల్ శాసనములను ఇండియామంత్రి వివరించి చెప్పి, ఇట్లనెను:

"రాష్ట్రీయ ప్రభుత్వాలు కావలెనని ఇంకా నిర్బంధంగానే ప్రవర్తిస్తున్నవి. ఇంకా, గతసంవత్సరంలో పొందిన అనుభవం మూలాన, ఆత్మవిశ్వాసం తగినంత లేకుండా వ్యవహారం సాగుతున్నది. ఆహారధాన్యాలను అధికారులు సేకరించి స్టోర్ చేసి ఆతర్వాత పంపకం చేస్తున్నారు. మిలిటరీవారి సహాయం గత సంవత్సరంలో వలెనే ఈ సంవత్సరంకూడా లభ్యమవుతుంది.

"ఆహారధాన్యాల సేకరింపును పంపకాన్ని ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం పరిశీలనచేస్తూ వుంటుంది. ఆహారధాన్యాల పాలసీకమిటీ శిఫారసులను అమలుజరపవలసింది సాధారణంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల శాఖలు.

"పంటను హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రయత్నములను చేస్తున్నవి. ఇటువంటి ప్రయత్నాలకు సంబంధించిన విధానాలకని ఇండియా ప్రభుత్వం 2½ కోట్ల రూపాయల ఋణం ఇచ్చింది. 1½ కోటి రూపాయల విరాళం ఇచ్చింది.

"ఇటువంటి సహాయాన్ని ఇండియా ప్రభుత్వం చేస్తూనేవుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విధాల తంటాలు పడుతూనే వుంటవి. కాని ఎవరెన్ని చేసినా కడకు దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారధాన్యాల మొత్తం దేశంలో జనానికి వాడుకకు సరిపోదేమో ననిపిస్తున్నది పంట పండే కాలంలో వాతావరణం అనుకూలించకపోతే, దేశానికి మొత్తంమీద తిండి తక్కువ కావడం అసంభవం కాదు

"1943-44 లో 7 కోట్ల 71 లక్షల ఎకరాలలో వరి, 3 కోట్ల 82 లక్షల ఎకరాలలో జొన్న, 2 కోట్ల 85 లక్షల ఎకరాలలో గోధుమ పండించవలెనని అధికారులు సంకల్పించారు. ఇక రెండు సంవత్సరాలవరకు ఇంతకన్నా హెచ్చుగా పండించలేరు. అధికోత్సాహంతో పని చేయాలనే ఉద్దేశంతో 1943-44 ఎస్టిమేటునే ఎక్కువగా వేయడమైంది."

భారత ప్రతిష్టంభన

లండనులో ఆందోళన

లండన్, ఏప్రిల్ 6:

భారతరాజకీయ ప్రతిష్టంభనకు, కాంగ్రెసునాయకుల విడుదలకు, ఇండియాకు ఆహారం రవాణాకు సంబంధించిన అనేక తీర్మానాలు (మొత్తం 11) మే మాసంలో జరిగే లేబరుపార్టీ సమావేశంలో ప్రతిపాదనకై వచ్చివున్నవని తెలిసింది.

'ఇండియాలో తిండి తక్కువ కావడం అసంభావ్యం కాదు'

గవర్నమెంట్ కంట్రోల్ వివరణ

పార్లమెంటులో ఇండియా మంత్రి ప్రకటన

లండను, ఏప్రిలు 6:

ఎవరు ఎన్నిచేసినా, భారతదేశంలో మొత్తానా తిండి కొంత కొఱతపడడం సంభవమేనని ఇండియామంత్రి ఎమెరీ నేడు కామన్స్ సభలో సూచించెను.

ఇండియాలో మళ్లీ క్షామం రాకుండా కాపాడేందుకు తగిన చర్యలు అధికారులు పుచ్చుకున్నారా? అని సోరెన్సెన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఒక దీర్ఘ ప్రకటన గావిస్తూ ఎమెరీ పై సూచనను జేసెను.

క్షామకారణములను గురించి ఎమెరీ ఇట్లనెను: ఇందుకు కారణము లనేకం. వాస్తవానికి కొన్నింటిని తప్పించడానికి యెటువంటి గవర్నమెంటు వల్ల కూడా కాదు.

బియ్యం దిగుమతుల నిల్పుదల ఒక కారణం. కొట్లకొలదిగా దేశంలో వున్న చిన్న రైతులవద్ద మగులుబడు కొనగల ధాన్యాన్ని అంతటనీ సేకరించగల పరిపాలన విధానాన్ని అమలు జరుపగల సిబ్బంది లేక పోవడం మరొక కారణం జనాభా పెరుగుదల, దానికితోడు నౌకల ద్వారా రవాణా సౌకర్యం లేకపోవడం-వీటన్నిటివల్ల ధరలకు న్యాయమైన తగ్గుదలలో వుంచడానికి వీలుగాక పోయింది. నిరుపేదలందరికీ ఆహారం అందుబాటులో వుండేలాగున చేయడానికి సాధ్యం కాలేదు."

'కొంత తక్కువైనా, ఇబ్బంది ఆపేలేదు'

మలబార్, దక్కన్, బోంబాయి ప్రాంతాలలో 'బియ్యం సప్లయి తక్కువైనప్పటికీ, అంత మరీ ఇబ్బందిపడుచు గలిగేటంత తక్కువకాదు' అని ఇండియా మంత్రి ఆశిస్తున్నాడు.

"జొన్నపంట గోధుమపంట తెనులు వచ్చి దెబ్బతిన్నవి. వర్షాలు సకాలంలో లేవు. అందుచేత ఎంతపంటను సేకరించి ప్రభుత్వం పంపకం చేయగలదో చూడవలసి వున్నది. దాని మీద పరిస్థితి ఆధారపడివున్నది." అని ఆయన ప్రకటించెను.

కంట్రోల్ వివరణ

ఇండియా ప్రభుత్వం అమలు జరిపిన ఆహార ధాన్యాల కంట్రోల్ శాసనములను ఇండియామంత్రి వివరించి చెప్పి, ఇట్లనెను:

"రాష్ట్రీయ ప్రభుత్వాలు కావలెనని ఇంకా నిర్బంధంగానే ప్రవర్తిస్తున్నవి. ఇంకా, గతసంవత్సరంలో పొందిన అనుభవం మూలాన, ఆత్మవిశ్వాసం తగినంత లేకుండా వ్యవహారం సాగుతున్నది. ఆహారధాన్యాలను అధికారులు సేకరించి స్టోర్ చేసి ఆతర్వాత పంపకం చేస్తున్నారు. మిలిటరీవారి సహాయం గత సంవత్సరంలో వలెనే ఈ సంవత్సరంకూడా లభ్యమవుతుంది.

"ఆహారధాన్యాల సేకరింపును పంపకాన్ని ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం పరిశీలనచేస్తూ వుంటుంది. ఆహారధాన్యాల పాలసీకమిటీ శిఫారసులను అమలుజరపవలసింది సాధారణంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల శాఖలు.

"పంటను హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రయత్నములను చేస్తున్నవి. ఇటువంటి ప్రయత్నాలకు సంబంధించిన విధానాలకని ఇండియా ప్రభుత్వం 2½ కోట్ల రూపాయల ఋణం ఇచ్చింది. 1½ కోటి రూపాయల విరాళం ఇచ్చింది.

"ఇటువంటి సహాయాన్ని ఇండియా ప్రభుత్వం చేస్తూనేవుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విధాల తంటాలు పడుతూనే వుంటవి. కాని ఎవరెన్ని చేసినా కడకు దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారధాన్యాల మొత్తం దేశంలో జనానికి వాడుకకు సరిపోదేమో ననిపిస్తున్నది పంట పండే కాలంలో వాతావరణం అనుకూలించకపోతే, దేశానికి మొత్తంమీద తిండి తక్కువ కావడం అసంభవం కాదు

"1943-44 లో 7 కోట్ల 71 లక్షల ఎకరాలలో వరి, 3 కోట్ల 82 లక్షల ఎకరాలలో జొన్న, 2 కోట్ల 85 లక్షల ఎకరాలలో గోధుమ పండించవలెనని అధికారులు సంకల్పించారు. ఇక రెండు సంవత్సరాలవరకు ఇంతకన్నా హెచ్చుగా పండించలేరు. అధికోత్సాహంతో పని చేయాలనే ఉద్దేశంతో 1943-44 ఎస్టిమేటునే ఎక్కువగా వేయడమైంది."

బర్మాయుద్ధం

1 వ క్షేత్రీ తెరువాయి

సుప్రాబం- మిట్కియినా రస్తామీదుగా పురోగమిస్తున్న మన సేనలు ట్యాంకాకు దక్షిణంగా తిరిగి శత్రువుకు సంధించారు.

మా గాంగు లోయలోవున్న చైనా సేనలు షాడ్‌జుప్-కమెంగ్‌ల మధ్యనున్న వాకాంగుకోసం పోరాటం సాగిస్తున్నారు.

బర్మా సయాం రైల్వేపైన మిత్ర విమానదాడులు

ఏప్రిల్ 5 తేది అమెరికను విమానాలు రెండోసారి బర్మా - సయాం రైల్వేపైన దాడి సాగించినవి. సమీపంలో నుంచి బాంబులు వేస్తూ 8 వంతెనలను గ్వంసం చేసినవి. మరి ఐదువంతెనలు బహుశా నాశనమై వుండవచ్చు. రైలుమార్గం చాలా చోట్ల తెగగొట్టబడింది. దక్షిణబర్మాలో ఏప్రిల్ 5, 6 తేదులలో నదీ రహదారులమీదకూడా పగటిపూటనే విమానదాడులు జరిగినవి. 6 తేది అరఖాను, మాయూ కలడాన్ ప్రాంతాల్లో విమానదాడులు జరిగినవి.

17 వ డివిజన్ సాహసం

ఇంఫాల్‌రంగం, ఏప్రిలు 4:

తన వలయాన్ని క్రమక్రమంగా విస్తరించుకుంటూ అనూహ్యంగా శత్రువువీపుకురకటానికి తలపడుతూవుండే బ్రహ్మాండమైన సాలీడువలె ఇంఫాలు ప్రస్తుతం తయారవుతున్నదని ఆసోసియేటెడ్ ప్రెసు యుద్ధరిలేఖిని. డి. ఆర్. మంకేకర్ రాస్తున్నాడు. '17 వ ఇండియన్ డివిజను అనేకమైన ప్రతిఘటనలను లెక్కచేయకుండా 160 మైళ్లు టిడ్డింరస్తానుంచి జయప్రదంగా ఉపసంహార ప్రస్థానాన్ని నిర్వహించటం ప్రస్తుత మీ రంగంలో ప్రథమ ఘట్టం ముగిసిం దన్నమాట. విజయప్రదమైన ఈ ఉపసంహార కార్యసంరంభమే ఈ రంగంలో ముందు బరగగల సంఘటనలకు సూచనాదర్శం. ఇప్పుడీక ఇంఫాలు ప్రాంతంలోకి శత్రువేరావాలని మనం కనిపెట్టుకొన్నారోపక్కరలేదు. మనమే ముందడుగు వేసి కొంతల మాటున స్థావరమేర్పరచుకున్న శత్రువును కదియవచ్చు. టిడ్డిం రోడ్డుకు దిగువభాగంలో సంరంభం కొంతవరకు చల్లబడుతూవున్నది. ఇంఫాలుకు ఉత్తరంగానూ, ఈశాన్యంగా మాత్రం మరింత వేడెక్కుతూవుంది. ఈ రెండుదిక్కులా శత్రువు ముందుముందుకు రాజాస్తున్నాడు. పదిమైళ్లకు లోపలనే వున్నాడు.

ఉక్రుల్-రోడ్డుకు ఈశాన్యదిశను చేటి ఉదయం తెలతెలవారుతూ వుండగా, ఇక్కడికి 8 మైళ్లదూరంలో మనభారత సైన్యాలు పొంచివుండి, హఠాత్తుగా జపానుసైన్యాలమీద పడినవి 15 గంటలనుంచీ ఇప్పటి కింకా ఆ ప్రదేశంలో పోరు సాగుతూనేవుంది. ఇక్కడకు సరిగ్గా ఉత్తరపుదిక్కునున్న 5000 మైళ్ల ఎత్తుపర్వతప్రదేశంలో సిక్కుల పహారాదళానికీన్నీ, శత్రువులకున్నూ తీవ్రమైన పోరుజరుగుతూవుంది. శత్రుస్థావరాలమీద మనవారు ప్రయోగించే ఫిరంగిమోతలతో ఈరోజు నా గుడారం మారుమోగుతూ వుంది.

శత్రువు మణిపూరురోడ్డుకు పడమటికి వచ్చాడు

అక్కడికింకా వుత్తరంగా కొహిమా వైపునకు శత్రువు పురోగమిస్తూనేవున్నాడు. కొహిమాకు తూర్పున 50 మైళ్లలో వున్న జెస్నామీదుగా ఈ శత్రువురోగమనం సాగుతూవున్నది. శత్రువు మణిపూరు రోడ్డు పడమటిభాగంలో వున్నట్లు నిన్న మొట్టమొదటిదఫా తెలియవచ్చింది.

కొహిమా - ఇంఫాలులకు మధ్యనున్న 30 మైళ్ల ప్రదేశంలో, మణిపూరురోడ్డుకు తూర్పున నాగకొండలలో జపానువారు బలపమీకరణం చేసుకుంటూ వుండటం జట్టిన్నీ, దక్షిణంగా టిడ్డింరంగంమీద సంరంభం సడలిపోవటాన్ని బట్టిన్నీ, ఇంఫాలుకు ఉత్తరంగా వుండే ప్రదేశము ప్రస్తుతం ప్రధానరంగం కాబోతున్నది. ఇంఫాలుకు దక్షిణంగానూ, ఆగ్నేయదిశనూ శత్రువు రమారమి 40 మైళ్ల దూరంలో వున్నాడు. ఉత్తరంగానూ ఈశాన్యపుదిక్కున మాత్రం శత్రువు ఇంఫాలు మైదానంయొక్క అంచుల్లో నిలిచి, తన యెదుటనున్న విశాలమైన పద్మవనిలోయను పరికిస్తున్నాడు. ఇంఫాలుకు ఎన్నడైనా ప్రమాదం ఏర్పడేట్టయితే ఇక్కడికెంచే ఆ ప్రమాదం రావలసివస్తుంది. దక్షిణదిక్కునుంచి వచ్చి ఇంఫాలును పట్టుకుంటానని జపానువాళ్లు ఛేలే బాసాయికొట్టారు. కాని, 17 వ ఇండియన్ డివిజను చేత జపానువారి వ్యూహం పటాపంచలైంది.

జపానువ్యూహం మేమైనట్టు?

న్యూఢిల్లీ, ఏప్రిలు 6:

మేజర్ జనరల్ డేవిడ్ టెసెంట్ కావాన్ నాయకత్వంకింద పనిచేస్తున్న 17 వ ఇండియన్ డివిజనును వేరుచేసి, సర్వనాశనం చెయ్యడానికని జపానువారు ఛిన్‌కొండల సంరంభం సాగించారు. ఛిన్‌కొండలలోని జపానుసైన్యాలు రెండుగా చీలి టిడ్డింకు దక్షిణంగా మణిపూరు నదినిదాటి పైకెగుండా ఉత్తరంగాబయలుదేరి వెళ్లినవి. అక్కడ రస్తాను తెగగొట్టి 17 వ డివిజనును వేరుచేయడమే జపానువారి వుద్దేశం. రోడ్డును అనేకతావులలో తెగగొట్టినమాట నిజమే. కాని 17 వ డివిజనునుమాత్రం కట్టివేయలేకపోయినారు. 17 వ డివిజను సైనికులు సాహసంతో విజృంభించి, మార్గంలో బలమైన జపానుదండులను చెండాడుతూ, ఉత్తరంగా వచ్చి ఇంఫాలును చేరుకున్నారు. దీర్ఘమైన ఈ పోరాటంలో విమానాలు చాలావరకు కీడివిమనును కాపాడుతూ వచ్చినవి. వీరిలో దెబ్బలు తిన్నవారిని విమానాలమీద తీసుకవచ్చేశారు. శత్రువులుతిన్న దెబ్బలకంటె ఇవి చాలా తక్కువ. ప్రస్తుత సంరంభంలో దాదాపు 8000 మంది జపానుసైనికులు ఈ డివిజను వల్ల హతులైనారు.

ఇక్కడికి ఉత్తరంగా, ఇంఫ

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

శ్రీ బి. వీరభద్రయ్యగారి సాక్ష్యము

రాజమహేంద్రవరము, ఏప్రిలు 4:

బళ్లారిజిల్లా ఎడిషనల్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ బి. వీరభద్రయ్యగారిని శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుతరామయ్యగార్లమీద తేబడిన క్రిమినుకేసులో 113 వ ప్రాసిక్యూషను సాక్షిగా ఏప్రిల్ 2-3-4 వ తేదీలలో స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజయ్యగారు విచారించిరి.

ఇంకను చీఫ్‌లో హాజ్యాలమునిచ్చుచు రాజమండ్రి సబుకలక్టరుగనియిలుకు జెందిన ఇ పి. నెం 9/1940 లో శ్రీ వెన్నేటి వనయ్యగారు చెల్లించిన 53 రూపాయలు తమకు ఇంకను యివ్వలేదని శ్రీ వెన్నేటి లక్ష్మీనారాయణగారి చ్చిన దావానోటీసువిషయమై ఏమిచర్య తీసికొనినది తెలుపమని తూర్పు గోదావరి జిల్లాకలక్టరుగారు 1943 ఫిబ్రవరి 13 వ తేదీని ఉత్తరము వ్రాసినది సాక్షి చెప్పెను. ఈ విషయమై అలమూరు డిప్యూటి తహశీలుదారుగారు విచారించుచున్నారని జిల్లాకలక్టరుగారికి జవాబు వ్రాసితి మనియు, 17-2-43 తేదీని ఆలమూరు డిప్యూటి తహశీలుదారుగారివద్దకుండి రిపోర్టు వచ్చెననియు, 5-8-1940 తేదీని యీ సొమ్ము (రెండవముద్దాయి)కోర్టు సమాస్తా అచ్యుతరామయ్యగారికి చెల్లింపబడినట్లు రిపోర్టులో వ్రాయబడియుండెననియు సాక్షి చెప్పెను. దావానోటీసు జిల్లాకలక్టరు ఆఫీసులో కాని, రాజమండ్రి సబుకలక్టరు ఆఫీసులో కాని కనిపించనందున దావానోటీసుకాపీని తమఎదుట దాఖలు చేయవలసినదిగా పార్టీకి నోటీసు యిచ్చితి మనియు, 1943 జనవరి 26 వ తేదీని దావా నోటీసు కాపీని శ్రీవెన్నేటి లక్ష్మీనారాయణగారు తమ ఎదుట దాఖలు చేసిరనియు, ఆ కాపీకి కాపీ వ్రాయించితి మనియు, సరిచూచినతరువాత కాపీ నుండి కాపీచేసిన కాపీపై సంతకం చేసితి మనియు సాక్షి చెప్పెను.

స్వామినాథన్‌గారి వకీలు శ్రీ అవధరాల రామారావుగారు క్రాసుపరీక్షచేయగా రెండవముద్దాయి అచ్యుత రామయ్యగారిధస్తూరి తమకు తెలుసుననియు, ఇస్మేలు సాహేబుగారి సంతకము, దస్తూరి కూడా తమకు తెలుసుననియు సాక్షి చెప్పెను. జిల్లాకలక్టరు పంపు రిపోర్టులను సామాన్యముగా కవరింగు ఉత్తరములనాని, డి డి నెంబరు జేసి పంపుదు మనియు, కలక్టరుపంపు రిపోర్టులమీద యస్. జిస్ నెంబరు వేయు మనియు సాక్షి చెప్పెను. సూటునోటీసు ట్రూకాపీమీద తేది లేదనియు, వకీలుపేరు వ్రాయబడలేదనియు సాక్షి చెప్పెను. జిల్లాకలక్టరుగారి ఉత్తరముప్రకారము దావానోటీసు 1942 జూలయిలో యిచ్చినట్లు కనిపించుచున్నదనియు సాక్షి చెప్పెను. తాను 4-1-43 తేదీని ఘయిన్సరిష్టరునుబట్టి చూడగా 85 రూపాయల జరిమానాను వసూలుచేసినట్లు కనిపించుచున్నదనియు, ఈ సొమ్ము వసూలును చూపించుటకు యింతకుపూర్వపు రసీదుబుక్కు యింకొకటి వుండియుండవలె ననియు సాక్షి చెప్పెను. ఆ రసీదుబుక్కు ఏమైనది తా మిప్పుడు చెప్పలేమనికి- పూర్తిగా ఉపయోగింపబడిన రసీదుపుస్తకములను రికార్డుగు పంపుదు రనియు, ఆఫీసరుదగ్గర వుండవనియు సాక్షి చెప్పెను. ఎక్కువ విలువలేని ఆస్తులను హెడ్డుగుమాస్తాగారి సమక్షమున పార్టీలకు తిరిగి యివ్వబడు ఆచారమున్నదని సాక్షి చెప్పెను.

1942 సి. సి. 68 లో తాను పకసారి అడ్జరును చేసితి మనియు, యీకేసులో విలువగల ఆస్తివున్నదని తాను గుర్తింపలేదనియు, యీ కేసుకు సంబంధించిన ఆస్తుల ఫారములనకూడ చూచినట్లు జ్ఞాపకము లేదనియు, యీ ఆస్తుల ఫారము మీద ఆఫీసరు సంతకము లేదనియు, "ముట్టినది - కోర్టులో దాఖలుచేసితిని" వై ఆర్డరు (Sd) కె అచ్యుతరామయ్య యం. సి 10-8-42 అని వున్నదనియు సాక్షి చెప్పెను.

క్రిమినుకోర్టు డయరీలో ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు జైలుకు 1942 సి. సి. 63 ను ట్రాన్సుఫర్ చేసినట్లు 1-12-42 తేదీగల సాక్షి పాడి అక్షరములను చూపించి ఏమి చెప్పగలరని అడుగగా జైలిని తప్పక చదివి యుండవచ్చుననియు, యస్. వి. ఆదును పంపుకప్పును యీ విషయము తమకు జ్ఞాపకము లేదనియు, ట్రాన్సుఫర్ విషయమై కేసుఫైలు కాగితములమీద ఏమీ వ్రాయబడ లేదనియు, ఫస్టుక్లాసు మేజస్ట్రేటుకు బదిలీచేసినట్లు ఆర్డరు ఏమీ కనిపించదనియు సాక్షి చెప్పెను. సి. సి. 63 కు సంబంధించిన 500 రూపాయలు ఆస్తుల రిజిస్టరులో వ్రాయబడలే దని సాక్షి చెప్పెను. 1941 సి. సి. 164, సి. సి. 168 ఎడిషనలు ఫస్టుక్లాసు మేజస్ట్రేటుకు ట్రాన్సుఫరు చేసినట్లు ఆర్డరులు ఏమీ లేవని సాక్షి చెప్పెను. గోకవరము పోలీసువారిచే కనూలు చేయబడిన 75 రూపాయలు తమకు ముట్టలేదని శ్రీ ముండ్రు పట్టాభిరామయ్యగారు పిర్యాదు యిచ్చినట్లుగా తమకు జ్ఞాపకము లేదనిరి. ఈ 75 రూపాయలకు సంబంధించిన పిటీషనును ఇన్‌స్పెక్టరుగారు తమకు యిచ్చినట్లు జ్ఞాపకము లేదనిరి.

ప్రశ్న:—శ్రీ పుల్లుగారి కాలములో సబుట్రెజరీవారిచే నిరాకరింపబడిన 400 రూపాయల రీఫండు వౌచరుపై సంతకము చేసితిరా?

జవాబు:—శ్రీ 1942 జూలై 28 వ తేదీని శ్రీ యస్. బుచ్చిరాజుగారి పేరిట 400 రూపాయలకు శ్రీ పుల్లుగారు రీఫండు వౌచరు నిచ్చిరి. మూడు మాసములు దాటిపోయినందున తిరిగి నేను 1942 డిసెంబరు 20 వ తేదీని ఆ ఆర్డరుపై తిరిగి సంతకము చేసితిని పుల్లుగారి కాలములో సబుట్రెజరీవారు యీ రీఫండు ఆర్డరును నిరాకరించినట్లు నాకు తెలియదు.

ఈ సాక్షి క్రాసుపరీక్ష నేటి సాయంకాలముతో ముగిసెను. అంతట నేటికి విచారణ ముగిసెను.

చిత్తూరు తహశీల్‌దారు కేసు

చిత్తూరు, ఏప్రిలు 5:

ప్రాసిక్యూషన్ సాక్షుల క్రాసు పరీక్షకై ఈ దినము వాయిదా వేయబడియుండిన పై కేసును చిత్తూరు డిప్యూటి మాజిస్ట్రేటు శ్రీ డబ్ల్యూ. ఇ. జ్ఞానముత్తుగారి రీదినము విచారించిరి. ప్రాసిక్యూషన్ వారు చిత్తూరు-కాట్పాడిరోడ్డులో బండి తోలిన పి. డబ్ల్యూ. 3 వ సాక్షి చాల అపాయస్థితిలో నున్నందున అతను రాలేదని చెప్పి చిత్తూరు పలమనేరురోడ్డులో బండ్లను తోలినవాళ్లును, బండ్లలో మారువేషమున పోయిన ప్రాదేశిక సబ్ ఇన్‌స్పెక్టరును, లంచ మిచ్చుటకై రూ. లను తీసుకొనిపోయిన మరియొకరినిన్ని (అనగా పి. డబ్ల్యూ. 14, 15, 16, 17, లను) హాజరుపరచి వార్లను ఫర్‌దర్ క్రాసు చేయవచ్చునని సూచించినందున, కోర్టువారు 14 వ, పి. డబ్ల్యూను పిలిచి విట్నెస్ బాక్సు నెక్కించిరి.

అప్పట్లో, ముద్దాయిపక్షమున శ్రీ ఎమ్. ఎస్. ఎస్. రాఘవన్, అడ్వొకేటు గారు చిత్తూరు - కాట్పాడిరోడ్డుకు సంబంధించినవారినే ఫర్‌దర్ క్రాసు చేయుటకు సిద్ధముగ నున్నామనియు, నట్లు చేయుటయే యీ కేసుకు సంబంధించియున్నదనియు, చిత్తూరు-పలమనేరురోడ్డు సమాచార మిందుకు సంబంధపడ దనియు నచ్చటి పి. డబ్ల్యూ. సాక్షుల నీ కేసులో విచారించుట అసంబద్ధమనియు, నట్లు విచారించుట ముద్దాయికి విరుద్ధమగుననిన్ని తెలుపుచు మెమో దాఖల్ చేసిరి. అందుపై కోర్టువారు పబ్లిక్ ప్రాసిక్యూటరుగారి నభిప్రాయ మియ్యమని యడిగిరి.

అందుమీద, పి. పి. రావుసాహెబు, శ్రీ వెంకటరమణ అయ్యరుగారు వాదన చేయుచు, ముద్దాయి ఆరాత్రి చిత్తూరు-పలమనేరురోడ్డులో బండ్లనట్లు బయలుదేరుచున్నందున, నచ్చట ముద్దాయి నేరముచేసినట్లుగాను, ముద్దాయిని గురించినట్లున్ను ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పుచుండుటవలన నచ్చట నేరముచేసిన ముద్దాయి, యందు కు సమీప ప్రదేశములో నున్న నేరమును చేసియుండవచ్చుననే కారణముచే నచ్చటి సాక్షులనున్ను ఈ కేసులో రప్పించి రుజువుచేయుట ప్రాసిక్యూషనుకు విధియైయున్నదనియు, నదియిందుకు సంబంధించి యున్నదని న్నిన్ని చెప్పి ఎవిడెన్సు అక్టులోని నిబంధనల కొన్నింటిని చదివిరి.

అటుతర్వాత, మాజిస్ట్రేటుగారు పబ్లిక్ ప్రాసిక్యూటరుగారితో సేకీభవించుచు చిత్తూరు-పలమనేరురోడ్డులోని పి డబ్ల్యూ. సాక్షులు ముద్దాయికి ప్రతికూలమని తోచినవార్లను డిఫెన్సువారు క్రోసువేయవచ్చుననిన్ని యుత్తరువుచేసిరి.

అట్లనే యని, డిఫెన్సుకౌన్సిలు, శ్రీ రాఘవన్, శ్రీ దేవరాజులువాయుడుగార్లు చిత్తూరు- కాట్పాడిరోడ్డుకు సంబంధించిన ఈ కేసులో చిత్తూరు-పలమనేరురోడ్డులోని పై సాక్షులను ఫర్‌దర్ క్రాస్ చేయక త్రోసివేసిరి.

వీర్లతోపాటు, ఈదినము హాజరు కావలసిన చిత్తూరు- కాట్పాడిరోడ్డులోని పి డబ్ల్యూ. 3 వ, సాక్ష్యమును కూడా త్రోసివేయుట కంగీకరించిరి.

ఇంతటితో నేటి సమాచారము పూర్తి కాబడినది. మిగతా ప్రాసిక్యూషన్ సాక్షి, నోట్సులో ఇనిషియల్సు చేసిన మదనపల్లి డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ రామలింగస్వామిని విచారించుటకున్ను, డిఫెన్సు సాక్షులను విచారించుటకున్ను 12-4-44 తేదీకి వాయిదా వేయబడినది.

ధీలేశచంద్రచక్రవర్తి మరణము

కలకత్తా, ఏప్రిల్ 4:

బెంగాలు కాంగ్రెస్ నేషనలిస్టుపార్టీ మాజీ కార్యదర్శి యగు ధీలేశచంద్ర చక్రవర్తిగారు 69 ఏం, టాలీగంజియందలి తమ స్వగృహములో మరణించిరి.

అ. ప్రె.

కట్టెలకరువు

నిడదవోలు: ఇక్కడ కట్టెలు, కిరసనాయిలు బొత్తుగా దొరకడంలేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కట్టెల ధరలను నిర్ణయించుటతో పరిస్థితులు మరీ విషమించినవి. అనేక అడితీలనుంచి కట్టెలు మాయమైనవి.

రాజమహేంద్రవరము: కర్రలు, కట్టెలకు ప్రసిద్ధికెక్కిన రాజమహేంద్రవరపట్టణములో కట్టెలకు కరువు ప్రారంభమైనది. గత వారమదినములనుండి వంటచెరుకు దొరుకుట దుర్లభముగానున్నది. మారుజాతి పుట్టె 8-8-0 అమ్ముచున్నది. చిరుమాను, చింతలేదు అసలు దొరకుటలేదు. బొగ్గులు బస్తా నాల్గురూపాయలు అమ్ముచున్నది.

నెల్లూరు: ఈవూరికి సమీపంలో అడవులు ఎక్కువగానే యున్నప్పటికినీ, ఇక్కడ కట్టెలు దొరుకుట దుర్లభమైనది. కొన్ని కాఫీహోటల్సుకూడా కట్టెలకరువువల్ల, మూసివేయబడినవి. దాదాపు 800 బస్తాలు దిగుమతి అయినప్పటికినీ బొగ్గులు బొత్తుగా దొరకడంలేదు. ధర విపరీతముగా పెరిగిపోయినది.

నెల్లూరులో రేషనింగు

ఈ మాసములో నెల్లూరులో బియ్యం రేషనింగ్ అమలులోనికి రానున్నది. లెక్కలు తయారుచేయుట మున్నగునవి చాలవరకు పూర్తియైనవి.

ధర్మవరం: గతవారంనుండి ఇక్కడ కిరసనాయిలు రేషను మొత్తం హెచ్చింపబడినది. కాని ఇది తాత్కాలికపు చేర్పాటు అనీ, మళ్లా మొదటి 'కోటా' ఎప్పుడైనా అమలు జరుపబడవచ్చుననీ తెలియుచున్నది.

కట్టెలకరవు నివారణోపాయము

అగ్నికి గాలి దోడైనట్లు, ఆహారపదార్థములతోపాటు కట్టెల కరవుకూడా తోడై నడచుచున్నది. ఆ పొప్పు పొప్పు చేసి, ఆహారపదార్థములు ఎట్లోగట్లు, అవచాటుబడి సంపాదించుకున్నను, దానిని పక్వముచేయుటకు, కట్టెలు దొరకనిచో, ఆహారపదార్థములు దొరికియు నిష్ప్రయోజనమే గదా? ఆహారపదార్థములకంటె కట్టెల కరువు నివారించుట యెక్కువైన పనియని తెలియదగినది.

(1) ఒకటవ నివారణోపాయము.

బీడీలు, సిగరెట్లుసగము తయారవుచున్న ఆనిరిపొగాకుకొరకు, ఎన్నియో నూర్ల మణుంగులు బొగ్గు వ్యయమగుచున్నది. ఈ బీడీలు, సిగరెట్లు త్రాగుటవలన పైత్యోద్రేకము గల్గుట, దేహము నల్ల బారుట, నుండెలు యెండిపోవుట, క్షయాది రుగ్మతలు ఏర్పడుట ఇత్యాది దుర్గుణ ప్రాబల్య మేగాని దేహసౌఖ్య మావంతైనను గల్గునని తోచదు. దేహమునకు అసౌఖ్యకరమైన ఈ దురభ్యాసము దొలగించినచో ప్రపంచమానవులకు సౌఖ్యమును ప్రసాదించుటయు, ప్రస్తుతమందుగల కట్టెలకరవు నివారించుటకును కారణ మగుచున్నది. గాన ఆనిరి పొగాసు తయారుచేయుట నిరోధించినచో, కట్టెల కరువును దొలగించుటకు ఇయ్యది ప్రథమనివారణోపాయమని తెలియదగినది.

(2) రెండవ నివారణోపాయము.

కలకత్తా, బొంబై, మద్రాస్, ఢిల్లీ మొదలగు పెద్దపెద్ద పట్టణములలోను, జిల్లాలలోను, తాలూకాలలోను, ఎలక్ట్రిక్ (విద్యుచ్ఛక్తి) పవర్ వ్యాపించియున్నది. ఈ విద్యుచ్ఛక్తి వ్యాపించియున్న అన్ని గ్రామాదులలోను కట్టెలకు, బొగ్గులకు బదులు విద్యుచ్ఛక్తితో భోజన పదార్థములు పక్వపరచుకొనునట్లు ఏర్పాటు జరిగించినచో కట్టెలకరువు చాలాభాగం తగ్గిపోవును. ఇయ్యది రెండవ నివారణోపాయము—

(3) మూడవ నివారణోపాయము:—

బస్సులకు లారీలకు బొగ్గుస్థానే మోటు ప్రాప్తగవచ్చినది. దీనివలన ఎంతో బొగ్గు వ్యయమగుచున్నది. దీనిని రద్దుపరచినచో సామాన్య అనవసరప్రయాణములు తగ్గును. అవసరము గలిగినపుడు రయిల్వేలలో చేయవచ్చును. సరుకుల ఎగుమతులు బండ్లమీదను పడవలమీదను రయిల్వేలలోను జరుపుకొనవచ్చును. దీనివలన కొంత బొగ్గు వ్యయము తగ్గును. ఇయ్యది 3-వ నివారణోపాయము.

(4) నాల్గవ నివారణోపాయము:—

శవదహన సంస్కారములలన, కొంత కట్టె అనవసరముగ వ్యయమగుచున్నది. ప్రస్తుతము కొంతకాలమువరకు దహనము ఆపి సమాధిపద్ధతి జరిపినచో, కొంత మట్టుకు కట్టెలకరవు తగ్గవచ్చునని తోచుచున్నది. ఇతే మతవాదులు కొందరు తమ తమ ప్రార్థనాచారము వదలజాలక ఆ శాస్త్రీయ మని వాగ్వాదమును జేయు దమ కష్టపడు. ప్రస్తుతము జరుగుచున్న కట్టెలకరువు నివారణోపాయములకొరకై, వ్రాసినదేగాని, పొరాటి గాదని మనవిచేయుచున్నాను. ఇయ్యది నాల్గవ నివారణోపాయము.

పై నాల్గు కారణములు ఒకదానికంటె నొకటి మించినకారణములు గాని వేరు గాను. పై సంగతులన్నిటినిగాని కొన్నిటినిగాని ప్రభుత్వమువారు నివారింపబూనుకొనిన కట్టెలకరువు రూపనామక్రియలు లేక మాయ మైపోవును.

దాచేపల్లి రామబ్రహ్మం,
గుంటూరు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

సూళ్లూరుపేట

ఈ నెల మొదటి తేదీ నుంచీ ఇక్కడ కిరసనాయిలు రేషనింగు అమలులోకి వచ్చింది.

అనంతపురం

స్థానిక శాంతిస్మారక కార్యనిర్వాహక వర్గమునకు టి. యస్. రామచంద్రన్‌గారు అధ్యక్షులుగానూ, బి. రంగనాథంగారు కార్యదర్శిగానూ యెన్నుకోబడిరి.

తాడిపర్తి

ఇచటి ప్రేమకళాసంఘంవారు కస్తూరిబాయి స్మారకనిధికొరకును, మూలా నారాయణస్వామిగారి అధ్వర్యమున 'మధునేత' నాటకమును ప్రదర్శించిరి. సంఘం అధ్యక్షులు కర్నాట రంగయ్యశ్రేష్ఠిగారు ఇందును గురించి చాలాపనిచేసిరి.

తెనాలి

వెనుకటి వలెనే ఈ సంవత్సరము కూడా ఇక్కడ శ్రీరామనవమిఉత్సవములు జయప్రదముగా జరిగినవి. షుమారు లక్షమంది ఉత్సవంలో పాల్గొన్నారు. సత్యాగ్రహ చౌకు, గాంధీచౌకు, హనుమాన్ చౌకులందు శ్రీరామ కల్యాణ ఉత్సవములు వైభవంగా జరిగినవి.

గుంటూరు చేనేత పారిశ్రామికుల సభ

తెనాలిలో ఈ 10 వ తేదీన జరుగనున్న గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికుల వార్షిక మహాసభ సందర్భములో యిచ్చట ఆహ్వానసంఘమువారు చాలా చురుకుగా ప్రయత్నములు చేస్తున్నారు. స్థానిక చేనేత వస్త్రవ్యాపారులనుండి, చేనేత పారిశ్రామికులనుండి చందాలు విరివిగా వసూలుపరుస్తున్నారు. ఇప్పటికి రు 1000/- షుమారు వసూలు కాబడినట్లు తెలియుచున్నది. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రంలో ప్రత్యేకముగా పెండాలు నిర్మిస్తూవున్నారు. షుమారు 10 వేల చేనేత పారిశ్రామికులు ఆ సభకు హాజరవుతారని అంటూవున్నారు. పరిసర చేనేత కేంద్రములలో మహాసభను గూర్చి చాలాసరివిగా ప్రచారము చేస్తున్నారు. మహాసభ ప్రారంభకులు శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ ఐ. సి. యస్. గారు (రాష్ట్రీయ నూలుకమీషనరు.)

ఎయిడెడ్ స్కూలు టీచర్ల జీతములు

ఆంధ్రపత్రికా సంపాదకులకు!

ఆర్యా,

మన రాష్ట్రములో ఎయిడెడ్ ఉపాధ్యాయుల కిచ్చు జీతములు బొత్తిగా వారి జీవితావసరములకు కూడ సరిపోవుటలేదు. ఇందులకు ప్రభుత్వమువారు "మే మిచ్చునది ఎయిడెడ్‌గాని జీతము గాదనియు, మే మిచ్చు మొత్తమునకు మరి యంతచ్చో మే నేజర్లు ఉపాధ్యాయులకు జీతముల నివ్వవలసినవాని రనియు తలచుచున్నట్లు తెలియుచున్నది. కాని ఈ పాఠశాలలో నూటికి ఒక్కటికూడ నటులు చేయునట్లు కాన్పించదు. ఇంతియె గాక ఈ ఉపాధ్యాయులవద్దనుండి మేనేజర్లు షుమారున సెలకు 2½ రు చొప్పున తీసుకొనుటకు ప్రభుత్వమువారే అవకాశమిచ్చియున్నారు.

త్వరలో ఈ ఉపాధ్యాయులకు మూడు నెలల కొకపర్యాయము గ్రాంట్లు నిచ్చు పద్ధతినిమాని ప్రతినెలకు ఇచ్చెదరని తెలియుచున్నది. ఇది యెంతయును సంతోషకరమగు విషయము. కాని మేనేజర్లు పీరి పద్ధతుండి కొంత మొత్తమును (15 శాతము) తీసుకొనుపద్ధతిని చూన్పించి, వారి కనుఖ్యను ప్రభుత్వమువారు ఇవ్వవలయుననియు, లేనిచో స్వయంపోషక శక్తినేని చిన్న చిన్న మేనేజిమెంట్లను తొలగించి అట్టి పాఠశాలలను ప్రభుత్వమువారే స్వయముగా నిర్వహింపవలయు ననియు కోరుచున్నాను. అటుల చేయజాలకున్నంతకాలము ఈ ఉపాధ్యాయులు ఆర్థికముగా నభివృద్ధిని జెందజాలరని తలంచుచున్నాను.

ఈ విషయమై అందరు ఉపాధ్యాయులును, విశాల దృష్టిగల మేనేజర్లును, తదితర అభిమానులును తమ కృషిని సలుపవలసినదిగా కోరుచున్నాను.

మంగళగిరి రాధాకృష్ణమూర్తి,
సెక్రటరీ, లేపల్లె, ప్రాథమిక
కేంద్రోపాధ్యాయసంఘము.

భారత శాస్త్రజ్ఞులకు బ్రిటిషు ప్రభుత్వ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిలు 4:

ప్రభుత్వమువారు ఈక్రింది ప్రకటనగావించ మనున్నారు:—

ఆంగ్లదేశమును దర్శించి, ఆరువారములుండి, అచ్చటి శాస్త్ర, పారిశ్రామికసంస్థలవారితో చర్చింపవలెనని కోరుచు బ్రిటిషు ప్రభుత్వమువారు 7 గురు భారతశాస్త్రజ్ఞులకు ఆహ్వానములు పంపుచున్నారు. ఆహ్వానింపబడిన శాస్త్రజ్ఞులు:

డా॥ భట్‌నగర్ (శాస్త్రపారిశ్రామిక బోర్డు డైరెక్టరు, భారతశాస్త్రజ్ఞుల సభాధ్యక్షుడుగా నెన్నుకొనబడినవారు.)

డా॥ ఎస్. కె. మైత్రాగారు (శాస్త్ర పారిశ్రామిక పరిశోధనబోర్డు, రేడియో పరిశోధన కమిటీ అధ్యక్షులు) కర్నల్ ఎస్ ఎల్. భెటినూ, ఇండియన్ మెడికల్ సర్వీసు డైరెక్టరు జనరలు సర్ ఫిరోజ్ ఖారెటు న్యాయపాయ పరిశోధనబోర్డు ఉపాధ్యక్షుడు సర్ జె. సి. ఘోషు, బెంగుళూరు సైన్సు ఇన్‌స్టిట్యూటు అధిపతి.

ప్రొ॥ ఎమ్. ఎన్. షా, కలకత్తా విశ్వవిద్యాలయ ప్రకృతి శాస్త్ర పండితులు, డా॥ లక్ష్మణస్వామి మొదలియారుగారు, మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు.

ఈ 7 గురు మే మాసములో భారతదేశమునుండి ఇంగ్లండు వెళ్లి అచ్చట శాస్త్రీయ, పరిశోధన సంస్థలవారితో చర్చింపదెరు. (అ. ప్రె)

పత్రిక ధరావతు జప్తు

లాహోరు హైకోర్టువారి తీర్పు

లాహోరు, ఏప్రిల్ 4:

ఆసోసియేటెడ్ ప్రెస్‌వారు చెల్లించియుండిన 500 రూపాయల ధరావతును జప్తు చేయుమ పంజాబు ప్రభుత్వమువారు గావించిన ఉత్తరువును లాహోరుహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సేలు, న్యా॥ మెహరచందుమహాజన్, న్యా॥ మాన్టెగ్‌ల తోకూడిన ఫుల్ బెంచివారు రద్దు చేసి డి. ఏ. వి. కళాశాల విద్యార్థి సంఘపక్షమున స్వాతంత్ర్య దినప్రతిజ్ఞను ప్రచురించినందులకు ధరావతును జప్తు చేయుట ఉత్తరువు గావింపబడి యుండెను. అ. ప్రె



హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,
HAUZ QAZI, DELHI.
బిరక్ టవల్ & పాడ్‌బోల్టు, ఆల్ డ్రాప్సు, కీళ్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, కుత్తెలు, రెంచీలు, స్పానర్లు, వైసులు, ఊలులు, ప్లెయిన్ బిరక్‌లు, హోపా క్లేమ్లు, బిరక్ స్టవ్ పైపుఫిట్టింగులు.
అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు సప్లయి చేయబడును.
వివరములకు క్రాని కనుగొనవచ్చును.

ఫ్యాక్టరీ - "తిరువిశాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు

రిజిస్టరు
నెం. 61228 రు
నెం. 61228 రు
కమ్మల్ పైజు కమలం 1-కి రు. 1-3-0
జేరిపైజు కమలం 1-కి రు. 1-4-0
కమ్మల్ పైజు రాయల్ స్టార్ వజ్రములు జేరిపైజు
కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1
రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

అమోకా - వీట్
స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగాసరిపోన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు లాభగా పనిచేయును. గర్భాశయరోగాలకు పెట్టుట రాజును. (3)
RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta.
హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు: లినరైట్సు కంపెనీ. తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

కొత్తగాలు! క్రొత్త పోకడ!!
కవరకు ఐంగరు-బాలురకునమ్మకు కొత్తులేకవచ్చును.
ఈ ంగరములు
ఇది ఐంగరు గిల్టుచేసి పసిబాలుపులోపల లోహపు కడ్డీమీద లంగారు లేక తోడగబడి యుంది. కాస్తి ఖరీదుగా ఎక్కువ గాకనుము.
మా బాలాదారులందరు మా టి.పి. యస్. సోల్డర్ మెటల్ వగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె లేక మన్నవని, అట్లు లేకుండా చేయబడినదని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవితాలు గ్యారంటీ రాశాలను ప్రచారంకొరకు పెట్టుకున్నాము.
ఉంగరము 1-కి రూ. 10-0-0.
టి. పి. కాస్తి రూ. 0-10-0.
టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు. గోపుపారి బిల్డింగ్సు, బెజవాడ.

పర్గో - లాక్సు
ఇకేదవళారిట్టి. తేలికగా నుండును. పిత్తము, తలనొప్పి, కడుపులో వాయువు మొదలైనవాటిని కూడుకూపును.
ఏజెంట్లు కావలెను.



స్త్రీల మిస్టీరియా వ్యాధిని తెల్లబట్టు, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
ప్రభుత్వ సింధూరము
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
అలెంబరీస్ పాస్టిలెస్
ఆదగ్గును నివారించును.

P-1-3

కుష్ఠు, బొల్లి వగైరా
మీహామచ్చలు, సెగ, పవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
టి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, మౌలాలీ బిల్లా.

ఇదేమి యెప్పుడ వైశబ్దమురవ పెట్టకంబోరి గ్యారంటీ.
టి. ఎస్. కిరోలి. పేట్లు.

"స్టెడ్"
గ్రామోఫోన్ సూదులు.


40 సంవత్సరముండి ప్రసిద్ధిగాంచినది ఒక్క మాత్రచేతనే గుణము.
శేసంపిల్ పాకెట్ 0-2-0
40 మాత్రలపెట్టె 1-8-0
మద్రాస్ 2/, అరుణాచలస్టు త్రివెంకటం & కంపెనీ, ఏలూరువీధి, త్రిప్లికేన్.

ఈ వారపు చిత్రాలు

(గ్రామములో)

వెల్లింగ్టన్—"రెండుచుక్కలు"
బ్రాడ్వే—"భలేపెళ్లి - తారుమారు"
సాగర్—"రాయబారి"
ప్రభాత్—"పృథ్వీవల్లభ్"
స్టార్—"శకుంతల"
పెలెస్టు—"అప్నాఘర్"
పారగన్—"మరాఠీ"
క్రౌన్—"హరిశ్చంద్ర"
సరస్వతి—"అరుంధతి"
కినిమా సెంట్రల్—"చార్ క్రేమేకర్"
గెయిటీ—"గంగావతార్"
సన్—"కుబేర కుచేల"
రీగల్—"మదనకామరాజన్"

రాక్సీ—Jungle Book
న్యూగ్లోబ్—Bogart Sahara
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—Stag Door Canteen
మినర్వా—How Green Was my Valley
కాసినో-Assigament in Brittainy
బ్రైస్టెండ్—The Constant Nymph

మదరాసు రేడియో

11-4-1944 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 కే. వి. జానకి. మ॥ 1-40; 3-0 రికార్డులు. 2-30 కే. పి. లింగం. సా॥ 4-30 యస్. సురోచన. 5-30 టి. వి. విజయరాఘవన్. 6-40 ఆంధ్రసమ్మేళనం. 7-10 బందే ఖాన్ (సారంగి) 8-0 వి. యస్. రాజా అయ్యంగారు. రా॥ 10-0 టి. వి. విజయరాఘవన్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. రా॥ 7-10; 9-20 బందే ఖాన్ (సారంగి) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

12-4-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 టి. టి. వీరరాఘవాస్ (పిదేలు) మ॥ 1-40; 3-0 రికార్డులు. 2-10 జయరాము. 2-30, రా॥ 7-10 పై. ఆర్. వైద్యనాథయ్యరు. సా॥ 5-30; రా॥ 10-0 టి. ఆర్. బాలకృష్ణబ్రహ్మణ్యం. 7-45 తెనుగుగడ్డ కృష్ణా గోదావరిప్రాంతము (తెలుగులో ప్రసంగం.) 8-0 రుక్మిణి వాసుదేవన్. 9-45 యుద్ధసహాయ ప్రయత్నంగూర్చి ప్రసంగం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. 7-50 పద్మావతి శాలిగ్రామ రికార్డులు. సా॥ 6-40 పడవలరేవు. 7-55 యుగాల గానము, 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 7—

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెనిసవస్ డిటో ఆపీసువెం 71-10-0; 75-0-0 వేరుపెనగనూనె (ఇంగ్లీసు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో వగా 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగం డబ్బా 1 కి 18-0-9; కొబ్బరికాయలు (ఏలోసు రకం)1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0; అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగంది 1 వ రకం 208-0-0

చక్కెర: కాన్పురు 48-3-3. 49-8-3. ఐంగారు, వెండి: వవరను 1-కి (దోరువర) రు 52-4-0; వవరను 1 కి (చిల్లరధర) 52-5-0; పెట్లా బంగారు తులం 76 0-0; గోల్డు మూసా తులం 1 కి 75-8-0; పీచువెండి తులము 100 కి (కెడి) 137-0-0; తులంవెండి 1 కి 1-6-0.

న్యూయార్కు వస్తు మార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 6—

న్యూయార్కు వస్తు: మే 20.91/20.91; జూలై 20.55/20.57; అక్టోబరు 20.04/20 05 డిసెంబరు 19.85/19.86 జనవరి 19.79/19.79 మార్చి 19.68/19.69 మిడ్లింగ్ హోజరు Unreceived మేనెల (గరిష్టధర) 20-91 (కనిష్టధర) 20-81

మేనెల జాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	20.83
నిన్న ..	20 85
నేటి ముగింపు వెం	20 91
నిన్న ..	20 83

గోనెసంచుల ఎగుమతి నిషేధం

మదరాసు, ఏప్రిల్ 7:

వెన్నరాష్ట్రంనుండి వెలుపలకు సివిలు సప్లయిసు కమిషనరు అనుమతిలేనిది గోనె సంచులను ఎగుమతిచేయరాదని ప్రభుత్వం వారు నిషేధించిరి.

అట్టి అమోనియా సల్ఫేటు, పొటాషియం సల్ఫేటు మున్నగు యెరువు రసాయనముల యెగుమతికూడ నిషేధించబడినది.

మదరాసు నగరంలో రోజుకు నీళ్ళకుయను 52000 గ్రాంటు గనుగా 165000 బుడంగాను కార్పొరేషను వారికి ప్రభుత్వంవారు ఇవ్వనిశ్చయించిరి.

సర్ సఫ్రూ ఉపన్యాసం

1 వ పేజీ తరువాయి

ఒక్కసారి అటువంటి మిశ్ర మంత్రివర్గాలు ధ్వంసమైనాయి, ఇక నాటికి భిన్నాభిన్నం చేయడం బ్రహ్మాండం కాదు కోరికి ఇంకా ఒకటి ఊహించేయవచ్చు ఏ పక్షమూ దయనీయనా రాజ్యపరిపాలన తీర్మానాన్ని తెచ్చి నెగ్గించినా, అంతమాత్రం చేతనే అధికారంలో ఉన్న పక్షానికి స్వస్తి చెప్పడానికి వీలులేదనీ, ఆ విశ్వాస రాహిత్య తీర్మానాన్ని తెచ్చిన పక్షమూ, దానిని బలపరచిన పక్షమూ కూడా బరువుకు బరువుగా ఇంకొక ప్రభుత్వాన్ని స్థాపించడానికి సిద్ధంగా వుంటేనే అది మీద పడుతుందనీ ఇంకొక రక్షణ ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుతం మంత్రివర్గాలు గాని, శాసన సభలు గాని నవవని రాష్ట్రాలలో తిరిగి రాజ్యాంగ చట్టాన్ని యథాప్రకారంగా యేర్పరచేకోరికే గనుక ఉన్నట్టయితే ఈ విషయాలను రాజ్యాంగచట్ట నిపుణులూ, రాజకీయ వేత్తలూ సునాయాసంగానే పరిష్కరించి వేయగలరు. ఇంతకంటే వివరాలకు నేను ఇష్టపడదలచుకోలేదు అల్పసంఖ్యాక వర్గ ప్రభుత్వాలు రాజకీయాసక్తులనుబట్టి తాత్కాలికంగా నిర్ణీతమవుతూ వుటాయి. కాని అవి రాజ్యాంగ చట్ట చరిత్రకు గాని, అలవాటుకు గాని, సంప్రదాయానికి గాని కొత్తసూత్రం కావు పరిష్కార ప్రయత్నాలు చేయుటకు గాను కంచరంలో ప్రస్తుత అధికారి బృందంవారి చర్యలను సమర్థించేటంతటి నీతి సూత్ర నియమాలుగా గాని, స్థబ్దుగా గాని వారు ఉండవలసిన ప్రమేయం కానరాదు. రాజ్యాంగచట్ట నిర్వహణంలో లెక్కకువచ్చేది ఒక్క ఆజ్ఞా వాక్యాలుమాత్రమే కాదు; అధికారంలో ఉండే పక్షానికిగల ఒక్క సంఖ్యాబలము మాత్రమే కాదు. నైతికబలము, చాతుర్యము, ప్రవర్తన, ప్రతిష్ఠ—ఇవే సమష్టి పార్లమెంటరీ సంస్థల వ్యవహార నిర్వహణంలో యెక్కువగా లెక్కకు వచ్చేవి. ప్రజాభిప్రాయాన్ని తృణీకరించి పాలనేయ సంకల్పించుకొన్నట్లయితే ఈ సలహాసు యెన్నయినా ఆక్షేపణలు బహుసులభంగా లేవదీయవచ్చును. లేదూ, ఈ ప్రతిష్టంభనను తప్పించుకొని సవ్యంగా సాగిపోవడానికి మనస్సీపుట్టిందా, రాజ్యాంగచట్టబద్ధమైన ప్రభుత్వాలను తిరిగి స్థాపించడానికిన్నీ, వివిధ వర్గాల ప్రజలకున్ను, ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వానికిన్ని మధ్య సమరసమైన సంబంధాలను కల్పించడానికిన్నీ మార్గాలే దొరకకపోవు. ఎన్నయినా మార్గాలు దొరుకుతాయి. రాష్ట్రాలలో పైన చెప్పిన కొన్ని మార్పులు చేసినంత మాత్రం చేతనే నేను తృప్తిపడుతానన్నట్లుగా నేను సూచిస్తున్నానని దయయుంచి అనుకోకండి. ప్రజాహితబద్ధమూ, బాధ్యతాయుతమూ అయిన రాష్ట్రీయ ప్రభుత్వాలను ఎన్నెన్నో సంఘర్షణలు లేనిదే అటు ప్రజాహితబద్ధమూ కాని, ఇటు బాధ్యతాయుతమూ కాని కేంద్రప్రభుత్వానికి ముడిపెట్టుటకు వీలులేదని నా నిశ్చితాభిప్రాయము. ఈ కారణంవల్లనే నేను రాష్ట్రాలలో మార్పుతోపాటే కేంద్రంలోకూడా ఒకేగారి మార్పులుచేసి తీరవలెనని సలహా యిస్తున్నది. అవి వివిధములైన రాజకీయపక్షాల ప్రతినిధులతోనూ, వివిధ మతాలవారి, వివిధ తెగలవారి ప్రతినిధులతోనూకూడిన ఒక జాతీయ ప్రభుత్వంగా ఉండవలెను. దానికి ప్రస్తుత స్థితిగతులలో తాత్కాలికంగా ఎంతలేసిఅధికారాలివ్వవచ్చునో, ఎంతలేవేసి అధికారాలు అవసరమో జాగ్రత్తగా యోచించుకోవలసియున్నది. మంత్రివర్గాలు శాసనసభలకు సంపూర్ణంగా బాధ్యత వహింపగలిగితేనే గాని అంతా ఇంతాచేత తృప్తిపడనివారు నా సలహాను విమర్శిస్తారంటే అర్థమున్నది గాని, గడచిన నాలుగైదేండ్లుగా కూడా రాజ్యాంగచట్ట యుక్తాయుక్తతల విషయమై అణుమాత్రమయినా ఆదరం చూపని వారు కూడా నా సలహాను విమర్శించడం అదేటి. యుక్తమో నాకు బోధపడడం లేదు. మతవిభేదాలను నేను ఉపేక్షిస్తున్నానంటారేమో! లేదు, వాటిని నేను కాదనడం లేదు. కాని ఆ మత విభేదాలు వాటిని తొలగించే ప్రయత్నం చేస్తే పోతాయి గాని తొలగించే ప్రయత్నం చేయకుండా నిరాకరిస్తే పోతాయా? మన భవ్య తౌర్యక్రమంలో భారతదేశం మొత్తంయొక్క శ్రేయస్సే ప్రథమ స్థానం వహించవలసిన సమయం వచ్చిందని నా అభిప్రాయం. అంతమాత్రంచేత విభిన్న జాతులలోని అల్పసంఖ్యాక పక్షాల హక్కులను ఉపేక్షింపవలెనని నా అభిప్రాయం కాదు; అధిక సంఖ్యాకవర్గాలతో ఏకీభవించలేనివారికి సంపూర్ణమైన అభిప్రాయ స్వాతంత్ర్యాన్ని ఇవ్వకూడదనీ నా అభిప్రాయం కాదు. కాని ఇది పరస్పరమూ చర్చించుకొని, సంప్రతించుకొని పరిష్కరించుకోవలసిన విషయాలు కాని చిఱుము పట్టిపోయిన పాతభావాలనే కెట్టుకొని, ఎడమెడంగానే ఉంటూ పరోక్ష తీర్పులు చేసి పరిష్కరించుకోవలసినవి కావు. ఐకమత్య ప్రాముఖ్యాన్నిగురించీ, మత సామరస్య ప్రాధాన్యాన్ని గురించీ ప్రభుత్వంవారు మనకు అనునిత్యమూ మాటలతో మాత్రమే హితబోధచేసేకంటే వాటిని సాధించడానికి మనకు చేరలతో తోడ్పడడమే వారికి విధియైయున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెసు, ముస్లింలీగు, ప్రభుత్వంతో సహా ఇతర పక్షాలవారి క్రియాపూర్వకమైన సహకారము లేనిదే ఆ ఐకమత్యే సామరస్యాలు ఎలా సాధ్యపడతాయో నాకు తెలియడంలేదు. ఏదో ఒకపక్షం తాలూకు కాంగ్రెసు నాయకులకు పరిష్కార ప్రయత్నంలో ఇతర పక్షాల నాయకులను కలుసుకొని సంప్రతించే స్వాతంత్ర్యం ఇవ్వనంతవరకూ స్థితిగతులలో మనమే మీ మార్పులే ఎదురుచూడ నక్కరలేదు ముఖ్యంగా ఈ కారణంచేతనే నేను గాంధీగారినీ, ఇతర నాయకులనూ విడుదలచేయవలెననీ, చేసి ఒక జాతీయ మహాసమావేశాన్ని కూర్చవలెననీ కోరుతున్నది. ఈ విడుదలకు ప్రతిబంధకంగా ప్రభుత్వంవారు చెప్పుతున్న కారణ మొక్కటే—కాంగ్రెసువారు 1942 నాటి తీర్మానాన్ని దిద్దుకోలేదనీ, ఉపసంహరించుకోలేదనీ. ఈ ధోరణిలో ఏ పెద్ద పెద్ద రాజకీయ సమస్యలుగాని పరిష్కారం కాలేదనీ, కాబోలనీ నేను సవినయంగా చెప్ప సాహసిస్తున్నాను. దక్షిణాఫ్రికా, అయిర్లాండు, ఈజిప్టులో బయలుదేరిన రాజకీయ సమస్యలు ఈ ధోరణిలో పరిష్కారం కాలేదు నన్ను చెప్పమంటే నేను చెప్పేదేమిటంటే-ఆ 1942 తీర్మానానికి నే నెంత ప్రతికూలుడ నయినా, దానిని నేను ఎంత ఈసడించినా కూడా, స్వతంత్ర విచారణ సంఘంవారి నిష్పాక్షిక విచారణకు గూడా నోచుకొని నాయకులు తమను కట్టివేసిన ఆ కోటులలో నుండే తమ తప్పులు నొప్పుకోవలెననీ, వారిపై మోపబడిన 'దుష్ప్రవర్తన'కు సంజాయిషీ చెప్పవలెననీ కోరడమున్నదే అది నాకేమో చాలా విపరీత పద్ధతిగా కనిపిస్తున్నది. ఇందువల్ల కలిగే ఫలితాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయని నా అభిప్రాయం ప్రస్తుత సందర్భాలు పూర్తిగా పరేధోరణిని కనపరచవలెనని కోరుతున్నవి. వారిని గనుక విడుదలచేస్తే వారు యావద్దేశక్షేమదృష్టితో, నిరభ్యంతరంగా పకిళీలనుచేసి ఒక నికరమైన తీర్పుకు రాగలరనీ, హిందువుల మధ్యా ముస్లిముల మధ్యా, ఇంగ్లండు మధ్యా ఇండియా మధ్యా కూడా ఉన్న ముఖ్య సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కారమయ్యే ఏర్పాట్లు చేయగలరనీ నానమ్మకం."

తరువాత సప్రూ గారు 1942 ఆగస్టు నాటి కాంగ్రెసు తీర్మానముపై ఏర్పడిన సంఘటనలను వివరించి, విమర్శించి విమ్మబ ఇట్లనిరి: "నాయకులతో సంబంధన్నేహాలు నెలకొల్పకొనుట ప్రభుత్వమువారికి పూర్తిగా అంతఅసాధ్యమైపోయెనా? ఆ సంబంధన్నేహాలవల ఈ పరిస్థితులు చాలా చక్కబడియుండేవే? 1942 నాటి తిరుగుబాటు, అదేదో ప్రజాబాహుళ్యంపైన బయలుదేరిన పెద్ద తిరుగుబాటని భావించి, దానిని అంత పెద్దగా ప్రచారంచేసి ప్రకటించడం శోచనీయమని నా తలంపు. దానినే పెద్దగాచేసి, రాత్రీపగలూ అదే పనిగా దానినే పట్టుకొని, ఆ కారణంతో రాజకీయరంగంలో ముందడుగు వేయడానికి నిరాకరించడం తెలివిగల ప్రభుత్వం చేయదగినపనికాదు. నేడు దేశంలో ఆంతరంగికమైన స్థితిగతులు చాలా మారినవి. కాని ఒక్కసంగతి విశదముగా తెలుస్తున్నది. సర్వసాధారణమైన రాజ్యాంగచట్టబద్ధ ప్రభుత్వం తిరిగి స్థాపించడం మాత్రమే కాక సంపూర్ణ స్వపరిపాలన సంస్థలను స్థాపించుటసుగూడ వెంటనే అచ్చమైన సన్నాహాలు చేయవలెననీ, ఆంతరంగిక కష్టాల పరిష్కారంలో ప్రభుత్వంవారు ముఖ్యంగా పాల్గొనవలెననీ ప్రజాబాహుళ్యం గట్టిగా కోరుతున్నది. మనదేశంలోని అత్యధిక సంఖ్యాకులయిన ప్రజలు అప్పుడూ ఇప్పుడూకూడా ఫాసిస్టు, నాజీ తత్వాలను ప్రతిఘటిస్తూనే వున్నారు. ప్రజాస్వామిక ప్రభుత్వ సూత్రాలను పరమప్రాప్యంగా ఎంచుకొంటూ ఎదురు తెన్నులు చూస్తున్నారు. ఇవి జగమెరిగిన సంగతి అయినా కాని, ఇంగ్లాండులోని రాజుగారి ప్రభుత్వమున్ను, ఇండియా ప్రభుత్వమున్ను దూరదృష్టి చూపక, ఒకే ఒక స్థిర వైఖరినే అవలంబిస్తూండడము మిక్కిలి శోచనీయము.

ప్రస్తుత పరిస్థితుల పరిష్కారానికి ప్రస్తుతమున్న ఈ పరస్పర అవిశ్వాసమును నివారించడమే ప్రధానోపాయము ఈ అవిశ్వాసమే ప్రస్తుత పరిస్థితులకు దోహదముగా నున్నది.

వైస్రాయి కౌన్సిలు

ఇక వైస్రాయిగారి కౌన్సిలు సంగతికి వద్దాము దేశీయ, ఆర్థికశాఖ వ్యవహారాలు భారతీయుల చేతులలోకి వస్తాయని ఆశపడితిమి ఆ ఆశకూడ నిరాశయైనది ఎగ్జిక్యూటివు కౌన్సిలులో పదిమంది సభ్యులు భారతీయులేక ఉన్నారుకదా అని మాటవరుసకు వారు వాదించవచ్చును. కాని, గత్రిపాతికసంవత్సరాలలోను, ఇంకా అంతకన్న ఎక్కువగానూ కూడా ఇప్పుడు ఢిల్లీలో వ్యవహరిస్తున్న కౌన్సిలువలె ప్రజాభిప్రాయాన్ని సరకుగొనని, దేశంలో నైతిక ప్రతిష్ఠలేని కౌన్సిలు దేశే చూడలేదని నేను చెప్ప సాహసిస్తున్నాను."

రాష్ట్రీయ వ్యవహారాలు

తరువాత రాష్ట్రీయ వ్యవహారాలను గురించి సప్రూగారిట్లనిరి: "వీనిని గురించి బయలుదేరే ప్రశ్నలకు ప్రభుత్వంవారు సామాన్యంగా ఇస్తూవున్న సమాధానాలను నేనెరుగుదును. రాష్ట్రాలలో ప్రస్తుత మేర్పడియున్న పరిస్థితి విషయంలో ప్రభుత్వంవారి తప్పేమీలేదనియు, అనాలోచితంగా మంత్రిపదవులకు రాజీనామాలుపెట్టి, తమ బాధ్యతలను నిర్వహింప నిరాకరించిన కాంగ్రెసువారిదే ఆ తప్పంతా అనియు వారి వాదము. నిర్మొగమాటంగా చెప్పుతున్నాను. కాంగ్రెసువారి ఈ నిర్ణయానికి నేను సదా చింతిస్తూనే ఉన్నాను. తమతమ నియోజకవర్గాలవారికి తెలుపనన్నా తెలుపకుండానే వారు తమ పదవులకు రాజీనామాలు పెట్టి కూర్చోవడము సబబుకాదు; తెలివైన పనీ కాదు. కాని, ఇప్పటి ప్రశ్న యేమిటంటే—అయిదేండ్ల క్రిందట ఎన్నికలో కాంగ్రెసు చేసిన తప్పులకు సంవత్సరాల తరబడి దేశంలోని నియోజకవర్గాలను శిక్షలపాలు చేయడం ఏమి ధర్మము?"

కమలాదేవి ఉపన్యాసం

1-వ పేజీ తరువాయి

ఈ సభవారు సాంఘికసేవ చేయాలి వివిధరాష్ట్రశాఖలందు నిలవనున్న గృహపరిశ్రమలు స్థాపించి, అనేకమంది స్త్రీలకు పని కల్పించి తద్వారా యిపుడు ఎంతో అవసరమగు చిన్నపరిశ్రమలను దేశంలో అభివృద్ధి చేయవచ్చును.

మనదేశంలో మొత్తంపై 800 ప్రసూతి చికిత్సా కేంద్రములు కన్న ఎక్కువలేవు. 6000 మందికి ఒక నర్సుచొప్పున గలరు. ఇంత విశాలదేశానికి యీ ప్రధానచికిత్సా సహాయం చాలదు. కనుక యీ సభవారు నర్సులలో ఎక్కువమంది చేరేటట్లు ప్రచారం చేయాలి. ప్రస్తుతల ఆహారలేమి యెక్కువగ నున్నందున, స్త్రీలు ఆహార పదార్థాలు వృథాచేయక, మితంగా వాడడం దాచడం అలవాలు చేసుకొని ఆదుంబరపు విందులు మాని వేయాలి.

గనులలో స్త్రీలపని

గనులలో స్త్రీలచేత తిరిగి పనిచేయించుచున్నారు. ఇది క్రూరమని అన్యాయమని యీ దేశంలోను విదేశాలందు ఆందోళన విపరీతంగా జరిగినను లాభం లేకుండెను ఈ పద్ధతి మన్నించేవరకూ యీ సభవారు నిద్రపోరాదు.

స్త్రీలకై చట్టములు

భారతజాతియతకు సమష్టి జాతీయ చట్టనియమము లుండాలని అభివృద్ధికోసేవారందరును ఎంతకాలం నుండి యోచించుచున్నారు హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణమునకై రావుగారి సంఘం నియమించుట ఆ కొరతను కొంతవరకు తీర్చుచునవీన సంఘమునందు జాతి గోత్రములు ఎన్నడో కడువబడినను, వివాహచట్టమునకు యిని ఆడ్డువచ్చుట చాల విచారకరము ఏకభార్యానియమము ఉండవలసిందే. ఈ సభవారు వివాహమనేది ఉండితీరాలనే వాదించుచున్నారు. వివాహాలే ఉండరాదని ఎవ్వరును కోరరు. సాంఘిక కట్టుబెట్టములకు వివాహం అత్యవసరం. కాని వివాహనియమము చట్ట బంధమవలన సౌఖ్యరహిత మగుసంబంధములు కొనసాగాలనరాదు. న్యాయశాస్త్రము ఆ రీతిగా స్త్రీలకు పురుషులకు వేరువేరు నియమములను విధించి సంఘానికి అన్యాయం చేయరాదు. అటువంటి సందర్భాలలో కొన్ని సౌకర్యాలూసంగాలి.

మహిళాభ్యుదయ రాజకీయాలు

మహిళాసభలలో చేరిన మహిళలందరు రాజకీయంగా పాలితవర్గానికి చెందినవారే. కనుక వారు ఎన్ని బంధనములకు లోనైనా జీవించుచున్నా, ఎన్నడో స్వాతంత్ర్యం బడయగలమని ఊహించి కలలు కనడాన్ని యెవ్వరును వారింపజాలరు. అదీ చేయరాదంటే జీవింపరా దన్నట్లే కనుక మనోవాంఛలను భావివికాసమును బయటి ప్రపంచ చర్యలవలన మారుచుండినచో మహిళాసభ అడ్డు చెప్పజాలదు. ఇందు చేరినవారంతా వివిధ రాజకీయపార్టీలకు చెందినవారయినా అందరి ఆదర్శం ఒకటే. ఆ ఆదర్శాన్ని విడువరాదు. ఈ సభ ఏ రాజకీయపక్షమునకును చెందని సమష్టి సంఘముగనే యుండును."అని కమలాదేవి గారు తెలిపిరి.

రెడ్ క్రాసు

అనంతపురం: జిల్లా జాతీయ యుద్ధ కమిటీ అధ్వర్యమున రెడ్‌క్రాస్ ఉత్సవములు జరిగినవి. ఏప్రిల్ 1 తేదీ జరిగిన సభకు అధ్యక్షతవహించిన కలెక్టరు రామచంద్రన్ గారు రెడ్‌క్రాసు ఆశయములు వివరించి ప్రజలు విరివిగ విరాళముల నొసగవలసిందని కోరిరి. జి. సోమిరెడ్డి, ఎస్. యస్. మూర్తిగార్లు కూడా రెడ్‌క్రాసు సంఘములను ప్రోత్సహించవలసిన యావశ్యకతను గురించి మాట్లాడిరి.

కెన్యాలో భారతీయుల వలసపై నిషేధాలు

తొలగవలెనని స్టేటుకౌన్సిలులో తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిలు 6:

కెన్యాలో భారతీయుల వలసపైయుంచిన అమలులోనున్నవి నిషేధాలను తొలగింపజేయుటకు వెంటనే తగుచర్య తీసుకోవలని సిఫార్సుచేస్తూ శ్రీ పి. యన్. సప్రూగారు స్టేటుకౌన్సిలులో యీదినం ప్రతిపాదించిన తీర్మానమును సభవారు ఆమోదించిరి.

శ్రీ సప్రూగారు తీర్మానమును ప్రతిపాదిస్తూ యిట్లుపల్కిరి. భారతీయుల ప్రవేశము నిషేధిస్తూ శాసనములో నిష్కర్షగా ఉత్తరవు లేకున్నను, పరిపాలన ఆచారము ప్రకారము యిట్టి నిర్బంధము విచక్షణ భారతీయులు విషయమున చూపబడుచున్నది. యుద్ధం ప్రారంభమైనపుడు దాదాపు 10000 భారతీయులు తూర్పుఆఫ్రికా కాలనీలను వదిలివేసిరి. యుద్ధకార్యములలో సహాయపడుటకు సిద్ధముగా నున్నట్లు వారు సమ్మతి తెలిపిరి. కాని అట్టివారు భారతదేశానికో లేదా ఆఫ్రికా అంతర్భాగాలకో వెళ్లితే యుద్ధానికి చాలా సహాయం చేసినవారనుకురని వారికి తెలుపబడెను. రెండేండ్లక్రితం వైస్ హోజలైనవారు కాలనీలలో తిరిగి ప్రవేశించరాదనే నిషేధం యుండుటవల్ల అక్కడ ఆస్తి, యిండ్లు ఉన్నవారికి యీ నిర్బంధము చాలా యిబ్బంది కలిగిస్తున్నది ఈ నియమాలు అమలులో పెట్టుటకు ఆహారకొరతగాని నివాసముల కొరతగాని ఏమాత్రం కారణము కాజాలదు. భారతసైనికులు దక్షిణాఫ్రికాలోను యితరయుద్ధరంగాలలోను గొప్ప త్యాగాలు చేస్తూ ఉండగా యీరీతిగా భారతీయుల విషయమై అన్యాయమైన నిషేధాలు వర్తింపజేయుట న్యాయమా అనిరి.

కామన్వెల్తు రిలేషన్సు సెక్రటరీ శ్రీ ఆర్. యన్. బాన్‌ర్జీగారు ప్రభుత్వం తరపున తీర్మానమును అంగీకరిస్తూ యిట్లు చెప్పిరి. ఈ నిర్బంధ నియమాలు తాత్కాలికముగా యుద్ధ పర్యంతము మాత్రమే యుండగలవనియు, దేశీయులు కానట్టి వారందరికి ఎట్టి విచక్షణ లేక వర్తింపజేయబడుననియు, రెండేండ్ల కాలము ఊరు వదలిపోయిన వారిని తిరిగి రానిచ్చే విషయమైగల నియమము అంతకఠినముగా వర్తింప జేయబడదనియు కెన్యా, ఉగాండా టాంగనికా ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వానికి తెలిపి యున్నవి గనుక యీ విషయమున ఎక్కువ ఇబ్బంది యుండజాలదు.

పండిత హృదయనాథ కుంజ్రూ, హుసేను ఇమాం కలికరుగార్లు మాట్లాడుతూ తూర్పు ఆఫ్రికాలో భారతీయుల హక్కులను రక్షించటానికి ఒక భారత ప్రతినిధిని నియమించుట అవసరమని కోరిరి. ఆ విషయమును ఇండియా ప్రభుత్వం ఆలోచించగలదని బాన్‌ర్జీగారు తెలిపిరి.

ఇండియా ప్రభుత్వం కూడా యీ విషయమై తగుచర్య తీసుకుంటూ ఉన్నదని ఆఫ్రికాలోని భారతీయులకు తెలిసేట్లు ఇండియా ప్రభుత్వము ప్రతీకార చట్టమును అమలుపరచాలని శ్రీ వి. వి. కాలికర్‌గారు కోరిరి.

బాన్‌ర్జీగారు ప్రత్యుత్తర మొసగుతూ తూర్పు ఆఫ్రికాలో భారత ఏజెంటును నియమించడం అచ్చటి భారతీయులకు అంతగా నచ్చదనియు, తమ హక్కులను తామే కాపాడుకోగల బలము వారికి యున్నదని వారు అభిప్రాయపడుచున్నారనియు, శాసనసభ్యులు యింతగా కోరుచున్నందున ఇండియా ప్రభుత్వం తగుచర్య తీసుకోగలదనియు బాన్‌ర్జీగారు తెలిపిరి.

తరువాత సభవారు తీర్మానమును ఆమోదించిరి.

కేంద్రసర్వీసులలో ముస్లిముల కెక్కువ ఉద్యోగాలు యివ్వాలని హుసేను ఇమామ్ గారు ప్రతిపాదించిన తీర్మానమును సభవారు నిరాకరించినమీదట స్టేటుకౌన్సిలు సభ కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయబడెను. అ. పె

భారతశాసన సభ సమాప్తము

ఢిల్లీనుండి కార్యవర్గ సభ్యుల నిర్గమనము

న్యూఢిల్లీ, ఏప్రిలు 6:

భారతశాసనసభ సమాప్తమగుటచే పన్నెండు జనరలు కార్యవర్గసభ్యులలో చాలమంది విశ్రాంతికై తమ గృహములకు గాని, పర్యటనమునకు గాని వెళ్లిపోవుచున్నారు. సర్. సుల్తాన్ అహమ్మద్ గారు గతరాత్రి పాట్నా బయలుదేరి వెళ్లిరి. డా॥ ఖరే గారు నేడు పోయి బయలుదేరి వెళ్లిరి. సర్ అశోకరాయ్‌గారును, సర్ ఎడ్వర్డ్ బెథాన్‌గారును ఈ వారము బయలుదేరి వెళ్లనున్నారు. బెథాన్‌గారు బెంగాలు, అసాములలో పర్యటనము గావింపబోవుచున్నారు. వాణిజ్యసభ్యులు సర్ అజీజుల్ హక్కుగారు ఏప్రిల్ 17 తేదీన తూర్పు బంగాళమునకు వెళ్ళెదరు. డా॥ అంబేడ్కరుగారు ఏప్రిల్ 11 తేదీన బొంబాయికి బయలుదేరి వెళ్లి మే లో తిరిగి ఢిల్లీకి వచ్చులోపల బ్రాన్చ్‌గనులను దర్శించెదరు ఏప్రిల్ 10 తేదీన వారు మైకోపారిశ్రామికులతో సంప్రదించెదరు నేను ఇదివరకు తెలిపినట్లు ఆర్థికశాఖ సభ్యుడగు లియస్ మెనుగారు త్వరలో లండను వెళ్ళనున్నారు.

యుద్ధానంతర ఆరోగ్యాభివృద్ధి కమిటీ ఉపసంఘము మరు పారిశ్రామిక ఆరోగ్యసలహా కమిటీ ఈ నెల 12 తేదీన బయలుదేరి ఒక నెలపాటు పర్యటనము గావించును. బొంబాయి, అహమ్మదాబాదు, మద్రాసు, కోయంబత్తూరు, ఊటీ, మధుర మున్నగు ప్రదేశములకు కమిటీవారు దర్శించెదరు.

వ్యవసాయమునకు ప్రత్యేకశాఖ

త్వరలో వ్యవసాయమునకు ప్రత్యేక డిపార్టుమెంటు యేర్పరుపబడునని విషయజ్ఞులనుచున్నారు ఇప్పుడిశాఖ విద్య ఆరోగ్య, భూశాఖక్రిందనున్నది. ప్రస్తుత యేర్పాటు నను సరించి వ్యవసాయము విషయమై తగినంతర్థ 'జూసు' లేలేకున్న దనియు, యుద్ధానంతరము వ్యవసాయాభివృద్ధికి తగిన ప్లానులు వేయుటకుగాను ప్రత్యేకశాఖ అవసరమనియు తలపబడుచున్నది. క్రొత్తశాఖ యిదివరకు వలె సర్ జోగేంద్రసింగుగారి క్రిందనే యుండును. ఈ శాఖలో వ్యవసాయము, అడవులు, చేపలు మున్నగునవి చేరియుండును. స్వ. వి.

మణిపూరు ప్రాంతముపై శత్రువిమాన దాడి

నష్టము ఒకటిన్నర్వాము

షిల్లాంగ్, ఏప్రిల్ 6:

అసాము ప్రభుత్వమువారీ క్రింది ప్రకటన గావించుచున్నారు: —

ఏప్రిలు 3 వ తేదీ సాయంత్రము బహుకొద్ది శత్రువిమానములు కచ్చార్, మణిపూరుప్రాంతములపై దాడి గావించెను. కొద్ది బాంబులు మాత్రమే వేయబడెను. జననష్ట మేమియులేదు కొన్నగుడిసెలసు కలిగిన నష్టము అత్యల్పము. అచ్చటి ప్రజలు ధైర్యముగా నుండిరి.

సుఖప్రసవానికి

ఇది గర్భిణులకు ఆప్తబంధువు. ఆర్తవదోషము, గర్భస్రావము మున్నగు విపత్తులను పరిహరించి సుఖ ప్రసవమును కలిగించును. తల్లిశిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ క్షేమణములలో అద్వితీయమైనది.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
101, బ్రాడ్వే, మదరాసు.

8-4-44 రాజా డైమండ్ ఇండస్ట్రీ వారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

Prompt attention to V. P. P. orders.

ప్రస్తుతకాలపు నవీనతగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి వరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, : : తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సారిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రన్‌పిళ్ళ.

ఇంకా మించిపోలేదు. చూడండి!

చెంచులక్ష్మి (తెలుగు)

వెల్లింగ్‌టన్ టాకీస్ (మౌంటురోడ్.)

రోజూ 2 ఆటలు: సా॥ 6-30, రా॥ 9-45 గంటలకు.
శుక్ర, శని, ఆదివార